# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 14-02-2024 | సంపుటి: 16 సంచిక: 329 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13: ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఇందులో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఎన్‌టీఏ విడుదల చేసిన పేపర్ 1కు

మిగతా 2లో..

## పాకిస్థాన్‌లో రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం!!



కరాచి,ఫిబ్రవరి 13: పాకిస్థాన్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ లభించలేదు. ఆ దేశంలో 265 స్థానాలకు ఎన్నికలు జరిగాయి.మాజీ ప్రధాని ఇమ్రాన్ నేతృత్వంలో పాకిస్థాన్ తెహ్రీక్- ఇ-ఇన్సాఫ్ ( పీటీఐ) మద్దతు పోటీ చేసిన

మిగతా 2లో..






# ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు

## కాళేశ్వరంకోసం రూ.లక్ష కోట్లు ఖర్చు

- లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదు
- నిర్మాణంలో నాణ్యతాలోపం ఉంది
- డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ చక్కదిద్దలేదు
- ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు
- మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు
- రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతి
- ప్రజా కోర్టులో చర్చిద్దామని ఆహ్వానించాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన సీఎం, మంత్రులు



మహదేవపూర్,ఫిబ్రవరి 13: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టినా లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లోని పియర్స్‌ను మంగళవారం సాయంత్రం ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని ఇంజినీర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష ఎకరాలకు నీరు అందక పోయినా.. కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పారని విమర్శించారు. నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ.. సమస్యను చక్కదిద్దే పని చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ. 10,500 కోట్లు

మిగతా స్టేట్ రౌండప్ లో

## మేడిగడ్డ నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయి

- భారాస నేతలకు ఏటీఎంలా కాళేశ్వరం ప్రాజెక్టు
- తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- రెండు మూడు రోజుల్లో శ్వేత పత్రం విడుదల చేస్తాం
- మేడిగడ్డ బ్యారేజ్ ను కళ్లారా చూశాకే.. నివేదికపై చర్చిస్తాం
- కేసీఆర్ కూడా మేడిగడ్డకు రావాలి
- హెలికాప్టర్ సిద్ధంగా ఉంది
- హరీష్ రావు కూడా మేడిగడ్డకు రావాలి

అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి 13: మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5వ రోజు అసెంబ్లీ సమావేశాలు మొదలవ్వగా.. మంత్రి భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ మొదలుపెట్టారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోనూ లోపాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మేడిగడ్డ వాస్తవాలను కళ్లారా చూసేందుకు బీఆర్ఎస్ సభ్యులు కూడా రావాలని కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుతగిలారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేడిగడ్డపై అధికారులు ఇచ్చిన నివేదికను చర్చించాలంటే ముందు వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. మేడిగడ్డ నిర్మాణ లోపం వల్ల కుంగిందా, ఇసుకలో పేకమేడ కడితే కుంగిందా ? బాంబులు వేయడంతో

మిగతా 2లో..

## నాగార్జునసాగర్ డ్యాంను సందర్శించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం



నిడమనూరు, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృంద సభ్యులు సోమవారం రాత్రి నాగార్జున సాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకుంది. నాగార్జునసాగర్ డ్యాంకు చేరుకున్న సభ్యుల బృందానికి డ్యామ్ నీటి పారుదల శాఖ డ్యామ్ సూపర్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మల్లికార్జున్ పలువురు అధికారులు స్వాగతం పలికారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును, 13, 14,15వ తేదీల్లో డ్యామ్‌ను పరిశీలనలో భాగంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ టీమ్ గత నెల 9న కేంద్ర జలశక్తి

మిగతా 12లో..

## ఢిల్లీలో ఏడు లోక్‌సభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్‌కు ఇస్తాం

### కాంగ్రెస్‌కు ఆప్ అధినేత కేజ్రివాల్ ఆఫర్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13: ఇండియా కూటమిలో దోబూచులాట జరుగుతోంది. విపక్ష పార్టీలన్నీ కూమిటిలో ఉన్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. పొత్తులో ఉంటూనే ఎవరికి వారే అభ్యర్థులను ప్రకటించేస్తున్నారు. ఇప్పటికే యూపీలో అఖిలేష్ యాదవ్ అభ్యర్థులను ప్రకటించేశారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ కూడా బెంగాల్‌లో కాంగ్రెస్‌తోపొత్తు ఉండబోదని తెలిపింది. ఇకపోతే పంజాబ్, చండీగఢ్‌లో ఆప్ అభ్యర్థులను ప్రకటించేసింది. తాజాగా ఢిల్లీ విషయంలో కూడా అదే జరుగుతుందని చెబుతూనే కాంగ్రెస్‌కు ఒక సీటు ఇస్తామంటూ ఆప్ ప్రకటించింది. ఢిల్లీలో ఉన్న ఏడు లోక్‌సభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్‌కు ఇస్తామని ఆప్ తెలిపింది. ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ మాట్లాడుతూ.. వాస్తవ

మిగతా 2లో..



## ఇది రాజకీయ సభ కానేకాదు..

# పోరాట సభ

### ఆరు నూరైనా తెలంగాణకు అన్యాయం జరగనివ్వను

### కృష్ణా జలాలకై చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం

- నీళ్లు లేకపోతే తెలంగాణ ప్రజలకు బతుకు లేదు
- 24 ఏళ్లుగా పక్షిలాగా తిరిగి రాష్ట్రం మొత్తం చెప్పాను
- తెరాస ప్రభుత్వం వచ్చాకే ఫ్లోరైడ్ సమస్య పోయింది
- ఇప్పుడు నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మారింది
- నల్లగొండ సభలో భారాస అధినేత కేసీఆర్

### అన్యాయాన్ని ఊరుకునేది లేదు

- చివరిశ్వాస వరకు పులిలా కొట్లాడతా
- బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతం..!

### కాంగ్రెస్ సర్కారుకు కేసీఆర్ హెచ్చరిక

నల్లగొండ,ఫిబ్రవరి 13: నల్లగొండ వేదికగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. పదవులు శాశ్వతంకాదు.. తెలంగాణ ప్రజల హక్కులు శాశ్వతం.. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షానే ఉంటాం.. అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్‌కు వార్నింగ్‌లు ఇచ్చారు

మిగతా స్టేట్ రౌండప్ లో

'అటు కేంద్రాన్ని కానీ.. అధికారులను గానీ.. కృష్ణా ట్రిబ్యునల్ గానీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని భద్రప్ప పని చేయకుండా అప్రమత్తంగా ఉంచేటట్టు గానీ నడవాలంటే మనం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పులుల్లాగా కొట్లాడాలి. ఈ మాట చెప్పేందుకే నేను ఇంత దూరం వచ్చిన. మిమ్మల్ని సమీకరించిన. ఇప్పుడు గవర్నమెంట్ వచ్చింది. వచ్చిననాటి నుంచి మీరు చూస్తున్నరు. కొత్త గవర్నమెంట్ వస్తే ఏం చేయాలి. పోయిన గవర్నమెంట్ కంటే నాలుగు మంచి పనులు చేస్తాం. ఒక్కటన్నా మంచి మాట ఉన్నదా? పొద్దున లేస్తే సొల్లుపురాణం.. కేసీఆర్‌ను తిట్టాలే. కేసీఆర్‌ను తిడితే మీరు పెద్దోళ్లు అవుతరా? కేసీఆర్ మీద బదనాం పెడితే పెద్దోళ్లు అవుతరా? ప్రజల హక్కులు గాలికొదిలేసి ఏ విధంగా అసెంబ్లీలో మాట్లాడుతున్నరో.. దుర్భాషలాడుతున్నరో.. దుర్మార్గమైన పద్ధతిలో మాట్లాడుతున్నరో టీవీల సాక్షిగా చూస్తున్నరు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదు. కానీ, తెలంగాణ ప్రజల హక్కులు శాశ్వతం. మన వాటా శాశ్వతం. మన బతుకులు నిజం. మన పిల్లల భవిష్యత్ నిజం. దాని కోసం అధికారం ఉన్నా లేకున్నా తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడి రాష్ట్రం తెచ్చినం కాబట్టి.. బీఆర్ఎస్ సైనికులు కూడా అప్రమత్తంగా ఉండాలి.. మన పోరాటం కొనసాగుతూ ఉండాలి. ఆ విధంగా ముందుకెళ్లాలి'

- కేసీఆర్

## భారత్-యూఏఈ స్నేహబంధానికి ప్రాధాన్యత

### మా సోదరుడు బిన్ జాయేద్‌తో సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను

### యూఏఈ పర్యటనలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13: రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం యూఏఈ కి చేరుకున్నారు. గౌరవవందనంతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. 2015 నుంచి ఇప్పటివరకు

మిగతా 2లో..



## స్థిరమైన అభివృద్ధికి ముఫ్త్ బిజ్లీ యోజన తోడ్పాటు

- ప్రజల శ్రేయస్సు కోసమే పీఎం సూర్య ఘర్ పథకం
- ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం
- నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీల జమ
- రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు బ్యాంకుల రుణాలు

ప్రధాని నరేంద్రమోదీ వెల్లడి

2లో




# పంజాబ్-హర్యానా బోర్డర్‌లో యుద్ధ వాతావరణం

### దేశ రాజధానిలో మరోసారి కదంతొక్కిన రైతులు

- సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన రైతులు
- ఆరు నెలలకు సరిపడా నిత్యావసరాల సమకూర్పు
- ఢిల్లీలో భారీ నిరసనకు అన్నదాత సన్నద్ధం
- శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత
- రైతులపై బాష్పవాయువు ప్రయోగం

### రాజధాని సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్‌జామ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13: దేశ రాజధానిలో రైతులు మరోసారి కదం తొక్కారు. కేంద్రం గతంలో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చాలని కోరతూ ఢిల్లీ చలోకి పిలుపునిచ్చారు. మొదట డిమాండ్ల పరిష్కారానికి రెండు దఫాలుగా చర్చలు జరిపారు. కానీ, చర్చలు విఫలం కావడంతో భారీస్థాయిలో ఆందోళన చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల రైతులంతా.. ఢిల్లీకి ర్యాలీగా బయల్దేరగా.. పోలీసులు ఎక్కడికక్కడ

మిగతా 2లో..

## ఔటర్ రింగ్‌రోడ్డుపై మెడికో ఆత్మహత్య

### కారులో ఆత్మహత్య చేసుకున్న పీజీ వైద్య విద్యార్థి

హైదరాబాద్,ఫిబ్రవరి 13: కుటుంబాల్లో మనస్పర్థలతో కొందరు, అనారోగ్యం, పేదరికం, అప్పులబాధతో మరికొందరు, నిరుద్యోగం, పరీక్షల్లో ఫెయిల్.. ప్రేమలో విఫలం. ఇష్టంలేని పెళ్లితో ఇంకొందరు.. వరకట్న వేధింపులు,.అవమానం, డిప్రెషన్ ఇలా కారణాలు ఏవైతేనేం.

## ఉక్రెయిన్‌పై రష్యా జిర్కాన్ క్షిపణిని ప్రయోగం

గాజా,ఫిబ్రవరి 13: రష్యా తన అమ్ములపొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్ పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా.. కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది.

మిగతా 2లో..



## కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ

# బ్యారేజే కాదు

### ఒక బ్యారేజీ పిల్లర్లు కుంగితే ఇష్యూ చేస్తున్నారు

- శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘిస్తున్నారు
- ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకపోవడం అప్రజాస్వామికం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం

**శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారపక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్దిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు.**



హైదరాబాద్,ఫిబ్రవరి 13: పార్లమెంటు ఎన్నికల్లో లబ్దిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారని చెప్పారు. అయినా కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని.. అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు కుంగిపోతే కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎన్నికల వేళ తెలుగు రాష్ట్రాలలో పెరిగిన ఉత్కంఠ

2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరవడుతోంది. సర్వే రిపోర్టులతో దేశమంతా ఎన్నికల వేడి రాజుకుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఉత్కంఠ మొదలైంది. టీడీపీ, టీఆర్ఎస్ లు అతి పెద్ద పరీక్షను ఎదుర్కోబోతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని అధికార వైసీపీకి కూడా ఈ ఎన్నికలు పరీక్ష పెడుతున్నాయి. పవన్ కల్యాణ్ జనసేన భవిష్యత్‌ని తేల్చే ఎన్నికలు ఇవి. అయితే గాలి ఎటువైపు వీస్తుందో ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే, తమ పరిస్థితికి అనుగుణంగా ఎ.పి లో పార్టీల ఎంఎల్ఎలు, ఎంపిలు అటూ ఇటూ మారుతున్నారు. ఇక తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ మనుగడకు వచ్చే లోక్‌సభ ఎన్నికలు పరీక్ష పెడుతున్నాయి. ఎన్నికల నాటికి ఆ పార్టీలో ఎంతమంది ఎమ్మెల్యేలు..సిట్టింగ్ ఎంపీలు ఉంటారో తెలియని పరిస్థితి.. ఇప్పటికైతే బిఆర్ఎస్ నుంచి ఒక ఎంపీ కాంగ్రెస్ గూటికి చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవడం రేవంత్‌కు అనివార్యం. కాబట్టి బీఆర్ఎస్‌ను ఎంత బలహీన పరిస్తే ఆయన పని అంత సులువు అవుతుంది. ఇక ఏపి లో చంద్రబాబు నాయుడుకు ఇది అతి పెద్ద పరీక్షా సమయం. మరోవైపు జగన్ అధికారాన్ని కాపాడుకునేందుకు పథక రచన చేస్తున్నారు. బాబు 'రా కదిలిరా' అంటే.. జగన్ 'సిద్ధం' అంటూ యుద్ధం ప్రకటిస్తున్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ శాసనసభలోకి ప్రవేశించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. మరోవైపు, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హస్తం పార్టీని తిరిగి పట్టాలెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. అందుకు వచ్చే ఎన్నికలు ఆమెకు మంచి అవకాశం. ఇప్పటికిప్పుడు సీట్లు గెలవకపోయినా కాంగ్రెస్ ఉనికిని ప్రదర్శిస్తే షర్మిల సక్సెస్ అయినట్టే. ఇక ఈ ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీ వైపు వెళ్లాలో ఆచి తూచి అడుగులు వేస్తోంది. నిన్నటి మొన్నటి వరకు వైసీపీకి 24 ఎంపీ సీట్లు ఖాయం అనే పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు టీడీపీ వైపు మొగ్గు చూపిస్తున్నాయి సర్వేలు. దాంతో బీజేపీ కూడా టీడీపీ తో పొత్తు పట్ల విముఖ ప్రదర్శించే పరిస్థితిలో లేదు. అంతేగాక బీజెపితో జట్టు కట్టడం కోసం చంద్రబాబు నాయుడు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. 2018లో ఎన్నికల ముందు ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీకి ఒప్పుకున్న చంద్రబాబు చివరలో బిజెపి నుంచి విడిపోవడం, ఎన్‌డిఎ నుంచి బయిటకు రావడం కేవలం ప్రజలను నమ్మించడానికేనని అందరికీ తెలుసు. అయినా టీడీపీ బాబు ఘోరంగా ఓడిపోయింది. ఎన్నికల తరువాత బిజెపిని ఏనాడూ విమర్శించలేదు. ఇక పవన్ కళ్యాణ్ కూడా ఇలాగే వ్యవహరించారు. మోడీ, అమిత్‌షాల పట్ల అనుక్షణం విధేయత ప్రకటిస్తూ వచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్ తనపై ఉన్న కేసుల రీత్యా మోడీకి వంత పాడటం మినహా చేసేదేమీ లేదు. మోడీ సర్కార్‌కు పూర్తి మెజార్టీ వుండటంతో జగన్‌కు ఈ పరిస్థితి వచ్చింది. ఏదేమైనా ఏపీ లోని మూడు ప్రాంతీయ పార్టీలూ తమ ప్రయెజనాల కోసం మోడీ జపం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను ఘోరంగా దెబ్బతీస్తున్నారనేది ప్రజలకు తెలియంది కాదు. నిజానికి బీజేపీ గత ఎన్నికల్లో 0.96 శాతం అంటే ఒక శాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయి. అలాంటి బిజెపితో పొత్తు ఎందుకంటే అది కేంద్రంలో అధికారంలో ఉండటమే. ఎవరెటు పోయినా బీజేపీకి తన ప్రయోజనాలే ముఖ్యం. మరి కొద్ది రోజుల్లో కమలం పార్టీ తన వైఖరిని స్పష్టం చేయవచ్చు. అప్పుడు కానీ ఏపీ రాజకీయాలు మరింత రంజుగా మారతాయి. తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య బీజేపీ తన లాభాన్ని వెతుక్కుంటోంది. బీఆర్ఎస్ ఇప్పుడు బీజేపీని పల్లెత్తు మాట అనటంలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగా చేసుకుంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి బిఆర్ఎస్ నే టార్గెట్ చేశారు. ముందు బీఆర్ఎస్‌ని బలహీన పరచి ..ఎన్నికల నాటికి బీజేపీపై దాడిని తీవ్రం చేయాలనేది కాంగ్రెస్ ఎత్తుగడగా కనిపిస్తోంది.

## స్థిరమైన అభివృద్ధికి ముఫ్త్ బిజ్లీ యోజన తోడ్పాటు

ప్రజల శ్రేయస్సు కోసమే పీఎం సూర్య ఘర్ పథకం
ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం
నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీల జమ
రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు బ్యాంకుల రుణాలు

### ప్రధాని నరేంద్రమోదీ వెల్లడి

### 'సూర్య ఘర్'పథకాన్ని ప్రారంభించిన మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13: సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే.దాని అమలుదిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీస్వయంగా ప్రకటన చేశారు. ఇందుకోసం సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. "మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు.క్షేత్రస్థాయిలో ఈ పథకానికి ప్రచారం తీసుకొచ్చేందుకు.. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. వారు తమ పరిధిలో ఈ రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని సూచించారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. "సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం. గృహ వినియోగదారులు, ముఖ్యంగా యువత ఈ 'సూర్య ఘర్' పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నా. ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు" అని మోదీ వెల్లడించారు. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.



## ఢిల్లీలో ఏడు లోక్‌సభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్‌కు ఇస్తాం

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితుల ఆధారంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇచ్చే అవకాశం లేదని.. కానీ పొత్తు ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్‌కు ఒక సీటు ఇస్తామని ఆప్ వెల్లడించింది. సీట్ల సర్దుబాటుపై ఇండియా కూటమిలో ఇప్పటికే వివాదాలు పెరుగుతున్న వేళ ఆప్ ప్రకటన వెలువడటం గమనార్హం. తాజాగా వచ్చిన ఈ ప్రతిపాదనపై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఇటీవల పంజాబ్‌లో జరిగిన ఓ సభలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలోని ఏడు లోక్‌సభ సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. ఇప్పుడు దానికి తగ్గట్లుగానే ఆప్ నుంచి ప్రతిపాదన వచ్చింది. వాస్తవానికి ఇరు పార్టీలు ఢిల్లీలో 4:3 నిష్పత్తిలో సీట్లు పంచుకోవాలని చర్చలు జరుగుతున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా పరిస్థితులు ఏర్పడ్డాయి.

# పంజాబ్-హర్యానా బోర్డర్‌లో యుద్ధ వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

అరెస్టులు చేశారు.ఉదయం 10 గంటలకు పంజాబ్ లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీకి బయల్దేరారు. రైతుల్ని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళనను భగ్నం చేసేందుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో.. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో యుద్ధవాతావరణం కనిపిస్తోంది. రైతులను చెదరగొట్టేందుకు శంభు బోర్డర్ లో టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. ఢిల్లీ అంతటా 144 సెక్షన్ అమల్లో ఉంది. ఎర్రకోట వద్ద కూడా పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. ఢిల్లీకి చేరుకునే అన్ని మార్గాల్లోనూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా.. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని విరమించుకోవాలని కోరుతూ కేంద్రం రైతుసంఘాల నేతలతో చండీగఢ్ లో నిన్న చర్చలు జరిపింది. అర్ధరాత్రి వరకూ జరిగిన ఈ చర్చలు విఫలమయ్యాయి. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా.. రైతుల సంఘాల నేతలతో సమాలోచనలు జరిపారు.2020-21లో రైతుల ఆందోళనలు చేసిన రైతులపై కేసుల ఉపసంహరణకు సెంట్రల్ టీం అంగీకరించింది. అప్పటి ఆందోళనల్లో మరణించిన రైతుల కుటుంబాలకు ఇంకా ఎవరికైనా పరిహారం దక్కకపోతే వారికీ పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతు నాయకులు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ విషయంలో రైతుల సంఘాల నేతలకు, కేంద్ర బృందానికి ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో.. చలో ఢిల్లీ యథాతథంగా కొనసాగుతుందని రైతు నాయకులు తేల్చి చెప్పారు. రైతుల ఆందోళనలు భగ్నం చేసేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. దేశరాజధానిలో సోమవారం నుంచే 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. నగరంలో ట్రాక్టర్లను అనుమతించేదే లేదని తేల్చి చెప్పారు. తుపాకులు, మండే స్వభావం ఉన్న పదార్థాలు, ఇటుకలు, రాళ్లు, పెట్రోల్ వంటి వాటిని ఎవరూ తీసుకుని రాకూడదని స్పష్టం చేశారు. ఇక.. లౌడ్ స్పీకర్ల వాడకంపైనా ఈ ఆంక్షలు విధించారు. ఇప్పటికే బారీ కేడ్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా ఎవరినీ ఢిల్లీలోకి అనుతించడం లేదు. ఢిల్లీ హర్యానా సరిహద్దులను మూసివేశారు.రహదారిపై ఇసుక సంచులు, ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలను అడ్డుగా పెట్టారు. హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ మాక్ డ్రిల్‌ను కండక్ట్ చేశారు. డ్రోన్ల సాయంతో టియర్ గ్యాస్ ప్రయోగించారు. పలు ప్రాంతాల్లో డ్రోన్లతో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ వైపుగా వెళ్తున్న ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. కర్ణాటక నుంచి వెళ్తున్న 100 మంది రైతులను భోపాల్‌లో రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని నిఘావర్గాలు అనుమానిస్తున్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కనీసం 20 వేలమంది రైతులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆందోళనలు ఎలా చేపట్టాలనే దానిపై రైతుల సంఘాలు రిహార్సల్స్ కూడా నిర్వహించారు. పంజాబ్‌లో 30 సార్లు, హరియాణాలో 10 సార్లు రిహార్సల్స్ జరిగాయని నిఘా వర్గాలకు సమాచారం ఉంది. 2000 వేల ట్రాక్టర్లతో ఢిల్లీని చుట్టు ముట్టాలని రైతులు ప్లాన్ చేశారు. అయితే, ఆంక్షల సుడిగుండాన్ని దాటుకొని ఆందోళనలు కొనసాగిస్తారా? లేదా అని ఉత్కంఠ నెలకొంది. తమ డిమాండ్లను నెరవేర్చుకునే లక్ష్యంతో మంగళవారం దేశ రాజధాని దిల్లీ దిశగా అన్నదాతలు కదిలారు. ఈ ఉదయం పంజాబ్, హరియాణా నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో నగరానికి బయల్దేరారు. ఈ క్రమంలో కొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన నిఘా నివేదిక ప్రకారం.. ఒక్క పంజాబ్నుంచే వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు బయల్దేరతాయని, వాటిలో అన్నదాతలు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర సామగ్రిని తీసుకువస్తారని తెలిపింది. కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. 'సుత్తి, రాళ్లను పగలకొట్టే పరికరాలతో సహా కావాల్సినవన్నీ మా ట్రాలీల్లో ఉన్నాయి. ఆరు



నెలలకు సరిపడా రేషన్, డీజిల్‌తో మేం మా ప్రాంతాల నుంచి బయలుదేరాం' అని ఓ రైతు మీడియాకు వెల్లడించారు. ఆయన రెండు ట్రాలీల్లో సామగ్రిని తీసుకొని పంజాబ్‌లోని గురుదాస్‌పుర్ నుంచి దేశ రాజధానికి వస్తున్నారు. తమ యాత్రను భగ్నం చేసేందుకు ట్రాక్టర్లకు డీజిల్ దొరక్కుండా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు.2020-21లో ఉద్యమించిన రైతులు పలువురు ప్రస్తుత ఆందోళనలో పాల్గొంటున్నారు. అప్పట్లో వారు కొన్ని నెలల పాటు దిల్లీలో చలిని లెక్క చేయకుండా నిరసన చేపట్టారు. హామీ ఇచ్చినట్టుగా కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చలేదని, ఇప్పుడు వాటిని సాధించుకున్నాకే తిరిగి వెనక్కివెళతామని వారు స్పష్టంచేశారు. కాగా రైతులు తలపెట్టిన మెగా మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణా మధ్య ఉన్న శంభు సరిహద్దు వద్దకు భారీ సంఖ్యలో వచ్చిన రైతులపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. దిల్లీ దిశగా కదులుతున్న వారిని అడ్డుకునేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. బాష్పవాయువు ప్రయోగంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే బలగాలు డ్రోన్లతో స్మోక్ బాంబ్స్‌ను జారవిడిచారు. దీంతో నిరసనకారులు, మీడియా ప్రతినిధులు పరుగులుపెట్టినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులు వారి ప్రణాళిక ప్రకారం 'దిల్లీ చలో' మార్చ్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలోనే పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను వారు బద్దలుకొట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో దిల్లీ కి బయల్దేరారు. అటు సంగ్రూర్ నుంచి మరో బృందం కూడా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. ఈ సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ శర్వణ్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ.. "మేం బారికేడ్లను బద్దలుకొట్టాలనుకోవడం లేదు. చర్చలతోనే మా సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నాం. కానీ, వారు (కేంద్రం) మాకు ఏ విధంగా సాయం చేయట్లేదు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ర్యాలీ మొదలుపెట్టాం. రోడ్లను బ్లాక్ చేస్తామని మేం చెప్పలేదు. ప్రభుత్వమే అలా చేస్తోంది. పంజాబ్, హరియాణా సరిహద్దులు అంతర్జాతీయ సరిహద్దుల్లా కన్పిస్తున్నాయి" అని అన్నారు. రైతుల ఆందోళనను భగ్నం చేసేందుకు పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నగర సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. రహదారులపై బహుళ అంచెల్లో బారికేడ్లు ఏర్పాటుచేశారు. పలు చోట్ల కాంక్రీట్ బ్లాక్స్, ఇనుప కంచెలు, మేకులను అడ్డుగా పెట్టారు. దిల్లీ అంతటా నెల రోజుల పాటు 144 సెక్షన్ విధించారు. ముందు జాగ్రత్తగా పార్లమెంట్ సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను మూసివేశారు.సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. గాజీపుర్, చిల్లా సరిహద్దుల్లోని హైవేలపై కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి. ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. కిలోమీటరు దూరానికే గంటకు పైగా సమయం పడుతుండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు, అన్నదాతల ఆందోళనను అడ్డుకునేందుకు కేంద్రం పటిష్ఠ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రైతులను నిర్బంధించేందుకు వీలుగా దిల్లీలోని బావనా ప్రాంతంలో తాత్కాలిక జైలుగా ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. దీన్ని దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తోసిపుచ్చారు. రైతన్నలను జైల్లో పెట్టడం సరికాదన్నారు. ఈ ఆందోళనపై కేంద్రం, రైతుల మధ్య సోమవారం అర్ధరాత్రి వరకు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాల్సిందేనని రైతు నాయకులు చేసిన డిమాండ్‌పై ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో రైతులు ఆందోళన ప్రారంభించారు. ఇదిలా ఉంటే..'దిల్లీ చలో' ఆందోళన ఎలా చేపట్టాలన్న దానిపై రైతు సంఘాలు రిహార్సల్ నిర్వహించాయని, కొందరు రైతులు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా సహా పలువురు భాజపా సీనియర్ నేతల ఇళ్ల ముందు నిరసన చేపట్టే అవకాశాలున్నాయని ఆ నిఘా నివేదిక పేర్కొన్న సంగతి తెలిసిందే.

## కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజే కాదు

మొదటిపేజీ తరువాయి..



ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా మీరు వెళ్లే దారిలో రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలన్నారు.

కాళేశ్వరం ఫలితాలను గురించి రైతులను అడగాలని సూచిం చారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయక సాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్చుచేశారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ప్రాణహిత కట్టాలని చూస్తే అనేక అడ్డంకులు వస్తాయని చెప్పారు. నాడు కేంద్రం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ప్రాణహిత చేవెళ్లను ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. తాము నీళ్లు లేని ప్రాంతం నుంచి ప్రాజెక్టును తరలించి పంటలకు నీళ్లు అందించామన్నారు. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందంటే ఆ జలాల వల్లే జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారని, దేవాదుల పైపులు పేలి నీళ్లు ఆకాశమంత ఎగిరాయన్నారు. అలాంటి ఘటనలు జరగడం బాధాకరమని చెప్పారు. కానీ తాము ముందుకు వెళ్లాం కదా అని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించొద్దని తాము నిద్ర లేపితే లేచారని, ఈ రోజు బీఆర్ఎస్ సభ ఉందని మీరు డైవర్ట్ చేయడం కోసం పోటీ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ సభలో వెల్లడించిన ప్రతి అంశాన్ని తూర్పారబట్టారు. ఆధారాలతోసహా కాంగ్రెస్ వాదన అబద్ధమని నిరూపించారు. దీంతో ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ మంత్రులు, నేతలు హరీశ్‌రావుపై ముప్పేటదాడికి దిగారు.ఒకరి తర్వాత ఒకరు లేస్తూ హరీశ్‌రావును అడ్డుకొనేందుకు తీవ్రంగా యత్నించారు. అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతుండగానే మంత్రి ఉత్తమ్‌కుమార్ పదే పదే లేస్తూ అడ్డుతగిలారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు పదే పదే లేస్తూ చర్చకు ఆటంకం కలిగించారు. మంత్రులే కాదు ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, ఆది శ్రీనివాస్ తదితరులు సైతం తమ స్థానాల నుంచి లేచి హరీశ్‌రావు ప్రసంగానికి అడ్డుతగిలే యత్నం చేశారు. కాంగ్రెస్ మంత్రులు లేవడం.. హరీశ్‌రావు మైక్‌ను స్పీకర్ కట్ చేయడం సభలో చర్చ సందర్భంగా పరిపాటిగా మారిపోయింది.

## కర్ణాటక గూండాల రాష్ట్రంగా మారింది

కర్ణాటక,ఫిబ్రవరి13: శాంతిభద్రతల పరిస్థితిపై కర్ణాటక అసెంబ్లీలో మంగళవారం తీవ్ర వాగ్వాదం జరిగింది. కర్ణాటక గూండాల రాష్ట్రంగా మారిందని ఆ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ బీజేపీ ఆరోపించింది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం బతికే ఉందా, చచ్చిందా అని బీజేపీ నేతలు ప్రశ్నించారు. సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేత ఆర్.అశోక్ ఎమ్మెల్యేలు ఇచ్చిన వాయిదా నోటీసు ఆధారంగా శాంతిభద్రతలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత సభలో తీవ్ర వాగ్వాదం జరగగా, బీజేపీ ఆరోపణలపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను బీజేపీ నేత లేవనెత్తారు. ఇటీవల బెళగావిలో మహిళలను నగ్నంగా ఊరేగించడం, హవేరీ గ్యాంగ్ రేప్, సైబర్ క్రైమ్, టెర్రర్ సంబంధిత కార్యకలాపాల కారణంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ప్రతిపక్ష నేత ఆర్.అశోక్ అన్నారు. దీనిపై చర్చ జరగాలి. ఈ విషయం గత సెషన్‌లో జాబితా చేయబడింది, కానీ చర్చించలేకపోయిందని మండిపడ్డారు. అసెంబ్లీలో జరిగిన గందరగోళాన్ని చూసిన రాష్ట్ర హోంమంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తడానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని, ప్రశ్నోత్తరాల సమయం తర్వాత లేవనెత్తాలని అన్నారు.

శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనే ఆరోపణలపై ప్రభుత్వం స్పందిస్తుందని, అలాగే బీజేపీ హయాంలో జరిగిన హత్యలు, సంఘ వ్యతిరేక వ్యక్తులు బహిరంగంగా ఆయుధాలను ఎలా ఉపయోగించారో కూడా తెలుసని ఆయన పేర్కొన్నారు. ఆర్.అశోక్‌కు మద్దతుగా బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. హవేరీ గ్యాంగ్ రేప్ కేసులో సంబంధం లేని వ్యక్తులపై కేసు నమోదైనందున ఈ కేసు చాలా ముఖ్యమైనదని అన్నారు. మాండ్యాలో హనుమాన్ జెండా ఎగురవేసే విషయంలో సరిగ్గా అదే జరిగిందని.. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో అరాచక వాతావరణం కనిపిస్తోందని బీజేపీ నేత అన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన ఫలితాల్లో 100శాతం స్కోర్‌ను సాధించినవారు 23 మంది విద్యార్థులు ఉన్నారు. 100శాతం స్కోరు సాధించిన వారిలో తెలంగాణకు చెందిన వారు ఏడుగురు కాగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు విద్యార్థలు మొత్తం 10మంది విద్యార్థులు మన తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కావడం విశేషం.తెలంగాణకు చెందిన పబ్బ రోహన్ సాయి, రిషి శేఖర్ శుక్లా, ముతవరపు అనూప్, మదినేని వెంకట సాయి తేజ, హుందేకర్ విదిత్, కల్లూరి శ్రియాషస్ మోహన్, తవ్వ దినేశ్ రెడ్డిలతో పాటు.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తోట సాయి కార్తిక్, అన్నారెడ్డి వెంకట తనీశ్ రెడ్డి, షేక్ సూరజ్, 100 పర్సంటైల్ స్కోరు సాధించారు.2024 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు జేఈఈ మెయిన్ తొలి విడత పేపర్ 1 పరీక్షలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 11,70,036 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైయ్యారు. దీనికి సంబంధించిన ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 4 నుంచి 15 వరకు జరగనున్నట్లు ఎన్‌టీఏ వివరించింది. తొలి విడత రాసిన విద్యార్థులు మళ్లీ రెండో విడతకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ రెండు విడతలకు సంబంధించిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారు.

## పాకిస్తాన్‌లో రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం!!

మొదటిపేజీ తరువాయి..

ఇండిపెండెట్స్ 101 చోట్లు గెలిచారు. నవాజ్ షరీఫ్ చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-ఎన్ (పీఎంఎల్-ఎన్) 75 స్థానాల్లో విజయం సాధించింది. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) 54 సీట్లు కైవసం చేసుకుంది.పాకిస్థాన్ లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పీఎంఎల్-ఎన్, పీపీపీ పార్టీలు సంకీర్ణ సర్కార్ ను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, మాజీ మంత్రి బిలావల్ భుట్టోలు చేతులు కలిపారు. మరోవైపు పాకిస్థాన్ సైన్యం మద్దతు నవాజ్ షరీఫ్ కే ఉంది.నవాజ్ షరీఫ్ సారథ్యంలోని పీఎంఎల్-ఎన్, బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పీపీపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ముందుకొచ్చాయి. ఇరుపార్టీల మధ్య అంగీకారం కూడా కుదిరింది. అధికారం పంపకంపై కీలక ప్రతిపాదనలు జరిగాయి.పీపీపీ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీకి ప్రధాని పదవి ఇవ్వాలని ఆ పార్టీకి చెందిన నేతలు పట్టుబడుతున్నారు. అలాగే ప్రధాని పదవిని పీఎంఎల్-ఎన్ కు మూడేళ్లు, పీపీపీ రెండేళ్లు పంచుకోవాలనే చర్చలు నడుస్తున్నాయి. పాకిస్థాన్ లోని ప్రావిన్సుల్లోనూ రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాయి.

## భారత్-యూఏఈ స్నేహబంధానికి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి..

మోదీ ఏడుసార్లు యూఏఈలో పర్యటించారు. ఇదే విషయాన్ని ఆయన తన ఎక్స్(ట్విటర్) ఖాతాలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్-యూఏఈ స్నేహబంధానికి ఇచ్చే ప్రాధాన్యతను ఈ పర్యటనలు వెల్లడిచేస్తున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. 'మా సోదరుడు అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయేద్‌తో సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను. అక్కడ తొలి హిందూ దేవాలయాన్ని ప్రారంభించిన ఘనత నాకు దక్కనుంది. అబుదాబిలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడనున్నాను' అని భారత్ నుంచి బయల్దేరేముందు మోదీ పోస్టు పెట్టారు. తమ దేశానికి వచ్చిన మోదీని యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఆత్మీయంగా స్వాగతించారు. అబుదాబిలో వారిద్దరు భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ఇరువురు చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం 'అహ్లాన్ మోదీ' పేరిట ప్రవాస భారతీయులతో మోదీ మాట్లాడనున్నారు. ఫిబ్రవరి 14న వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అదే రోజు బాప్స్ స్వామినారాయణ్ సంస్థ నిర్మించిన హిందూ ఆలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఖతార్ దేశానికి వెళ్లనున్నారు.

## ఉక్రెయిన్‌పై రష్యా జిర్కాన్ క్షిపణిని ప్రయోగం

మొదటిపేజీ తరువాయి..

ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. "సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది" అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో.. ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లైంది.ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిసైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. "వారు చెప్పిన సమాచారం నిజమైతే.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం" అని ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.అమెరికాకు చెందిన 'ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థ'కు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8-10 సెకన్ల సమయం అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడటానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు. మెరుపు వేగంతో అమెరికా విమానవాహక నౌకలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా రష్యా దీనిని అభివృద్ధి చేసినట్లు నిపుణులు భావిస్తున్నారు.

ఈనెల 16న జరప తలపెట్టిన దేశవ్యాప్త పారిశ్రామిక, రైతు

# గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి

## నిర్మల్ జిల్లా కేంద్రంలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ,







నిర్మల్ ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి )

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టి యు ఆధ్వర్యం లో మంచిర్యాల్ చౌరస్తా చైన్ గేట్ బస్ డిపో ఆర్డీవో ఆఫీసు ముందు వరకు ర్యాలీ జరిగింది, ఈ సంద ర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ, 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గ మార్చడం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లిం చాలని కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26, 000 చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడానికి అదే విధంగా దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను అలా అని అంబానీలకు కా ర్పొరేట్ సంస్థ లకు అప్పజెప్ప చూస్తున్నా బిజెపి ప్రభు త్వానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు రైతులు సంఘ టిత అసం ఘటిత కార్మిక వర్గం ఈనె ల 16న తలపెట్టిన దేశవ్యాప్త గ్రామీ ణ బంధు లో సింగరేణి కార్మి కులు కాంట్రాక్టు కార్మికులు ఈ సమ్మెలో ప్రజలు ప్రజా స్వామ్యవాదులు అంద రూ పాల్గొనా లని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న,కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కే లక్ష్మి కే రాజు చిన్నయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజురా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్‌గా దాసరి ప్రవీణ్ ఎన్నిక .

లోకేశ్వరం ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి )



లోకేశ్వరం మండలంలోని రాజురా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా దాసరి ప్రవీణ్ ఎన్నికయ్యారు. మంగళ వారం రోజు రాజు రా గ్రామ విలేజ్ డెవ లప్మెంట్ నూతన కమిటీని ఎన్నుకో వ డం జరిగింది. చైర్మన్‌గా దాసరి ప్రవీ ణ్, వైస్ చైర్మన్ గా బాలరాజు గౌడ్, క్యాషి యర్ గా పుప్పాల రోహిత్, జాయింట్ క్యాషియర్‌గా తమ్మ రాశి గంగాధర్, రైటర్ గా ఆయటి నవీన్,వాటర్ కమిటీ సభ్యులుగా గైని పవన్, సూరపు రాజు నియమితులయ్యారు. రాజుర గ్రామ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆశిద్దాం. అలాగే వీరితోపాటు మిగతా సభ్యుల్ని కూడా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## రామ భక్తులందరూ అయోధ్యకు తరలి రావాలి

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా కేంద్రం నుండి నేడు 14-02-2024 బుధవారం రోజున అయేధ్యరామమందిర్ దర్శన్‌యాత్ర కార్యక్రమాన్ని బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి,రాష్ట్ర నాయకులు జెండా ఊపి ప్రారంభిస్తారు.మహేష్ అన్న క్యాంప్ ఆఫీస్ నుంచి బస్సులు ఏర్పాటు చేయటం జరిగింది. ఉదయం 08:00 గంట లకు ఎమ్మెల్యే ఏలేటి మహేష్ అన్న క్యాంప్ ఆఫీస్ వద్ద కు రాగలరు. సిర్పూర్-ఖగజ్ నగర్ నుండి రైలు ( ట్రైన్ నంబర్ -07223లి ) సాయంత్రం 5 గంటలకు సిర్పూర్-ఖగజ్ నగర్ నుండి అయేధ్యకు బయ లుదేరును కావున రామ భక్తులు మధ్యాహ్నం 2 గంటలకు రైల్వే కార్యల యంలో రిపోర్ట్ చేయాలి.భక్తులు వెళ్ళేసమయంలో అదార్ కార్డు వెంట తీసుకువెళ్ళాలని అంజు కుమార్ రెడ్డి నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు. తెలిపారు

# అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకనే విమర్శలు



నేరడిగొండ ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేక రుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆడే వసంత్ రావు మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక, బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన బాధలో, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పై నిన్న చేసిన విమర్శలను ఆయన ఖండిం చారు, బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడుస్తున్నందుకు విమర్శలుమాని అభివృద్ధిలో పోటీ పడదామని అన్నా రు, అభివృద్ధిని ఆపితే బిఆర్ ఎస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఇటు వంటి వాక్యాలు పునా రవృత్తమౌతే సహించేది లేదని పేర్కొన్నారు, ఈ కార్యక్ర మంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసి డెంట్ నాయుడు రవి, మైనార్టీ చైర్మన్ వకిల్, నాయ కులు పాలశ ంకర్, ఆడే జనార్ధన్, రాములు, కృష్ణ,రవి, రాజా గౌడ్,శంకర్, ఆసిఫ్, నాయ కులు లు పాల్గొన్నారు,

# నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు



మందమర్రి , ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి) :

మందమర్రి ఏరియా లోని అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో మందమర్రి ఏరియా జీఎం ఏ. మనో హర్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ మందమర్రి ఏరియాలో ఏర్పాటు చేయుటకు సమీక్ష సమావేశం నిర్వ హించారు. మందమర్రి ప్రాంతంలో డిగ్రీ/డిప్లమా /ఐటిఐ/ఎస్ఎస్ సి అర్హత పొందిన నిరుద్యోగ యువత కోసం 8 స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను నిర్వహించాలని ప్రతిపాదించారు. ప్రాధాన్యమైన అర్హతలతో సాంకేతిక నైపుణ్యాభివృద్ధి కోసం కాస్మోటాలజీ (మహిళలకు మాత్రమే), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ ఫోన్ టెర్న్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వె ల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ శిక్ష ణ కోర్సులు ఉన్నాయని తెలిపారు. ఈ స్కిల్ డెవల ప్మెంట్ శిక్షణ త్వరలో ప్రారంభించడానికి మందమర్రి ఏరియాలోని అధికారులకు తగు సూచనలు సలహాలు జీఎం తెలి యజేశారు. సర్టిఫికెట్ల తోపాటు పూరించిన దరఖాస్తు యొక్క హార్డ్ కాపీలు ఏరియాలోని ఎంవిటిసి కార్యాలయంలో సమర్పించాలని, ఆఫ్ లైన్ లో నింపిన దరఖాస్తులను నేరుగా సంబంధిత ఎంవిటిసి కార్యాల యంలో సమర్పించాలని తెలి పారు. %www.scclmines.com/apprenticeship% ఎస్ఎస్సిఎల్ వెబ్ సైట్ పోర్టల్ 2024 ఫిబ్రవరి 13 సాయంత్రం నుండి తెరిచి ఉంటుందని, స్కిల్ డెవల ప్మెంట్ శిక్షణ కోర్సుల వివరాల కొరకు ఏరియా లోని ఎంవిటిసి కార్యాలయంలో సంప్రదించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్, మందమరి ఏరియా హెచ్ఓడి లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ముధోల్ సిఐ ను ఘనంగా సన్మానించిన బాసర బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు



బాసర ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)

ముధోల్ సీఐ మల్లేష్ బాసర ఎస్సై గణేష్ ను ఘనంగా సన్మానించిన బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించరు అనంతరం మండల ంలో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలని వారు కోరారు అందరి సహకారంతో శాంతి భద్రతలను కాపాడుతానని సిఐ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూకం రామారావు కౌట మాజీ సర్పంచ్ భోజరం పటేల్ మల్కన యాదవ్ మల్లయ్య యాదవ్ రాజు దేశా య్ నానం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## బాసర ఆలయం వద్ద పిచ్చి కుక్కల స్వైర విహారం





బాసర ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)

బాసర సరస్వతి దేవి ఆలయం వద్ద కలకలం స్థానిక ఓ లాడ్జి వద్ద పిచ్చి కుక్కల స్వైర విహారం సుమా రు నలుగురికి స్వల్ప గాయాలు... ఆటోలో ఆసుపత్రికి తరలింపురేపు ఉదయం మూల నక్షత్రం సందర్భ ంగా అమ్మ వారి ఆలయానికి వేల సంఖ్యలో జనాలు వచ్చే అవకాశం పిచ్చికుక్కల బెడద నుండి తప్పిం చాలని కోరుతున్న భక్తులు

# గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయండి


ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13(చెన్నూరు)



దేశాన్ని కాపాడడం కోసమే ఈ నెల 16న నిర్వహించ బోయే గ్రామీణ బంద్ సమ్మె ను విజయవంతం చేయా లని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపు నిచ్చారు. చెన్నూరు పట్టణం లోని భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయంలో అన్ని కార్మిక, ప్రజా సంఘాలతో బోడెంకి చందు అధ్యక్ష తన ఏర్పాటు చేయబడిన కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, మరో వైపు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, లేబర్ కోడ్ ల పేరుతో కార్మికులను కార్పొరేట్లకు బాని సలుగా మార్చే విధంగా కుట్రలు చేస్తుందని, అంతే కాకుండా రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వకుండ మోసం చేస్తున్నారని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని, తద్వారా ప్రజలు పేదరికంలోకి నెట్టబడడమే కాక ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని ఈ విధానాలను త్రిప్పికొట్టుటకోసం కర్ష కులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, స్కీం వర్కర్లు మరియు అన్ని ప్రజాసంఘాల నాయకులు ఈ నెల ఫిబ్రవరి 16 సమ్మె భారత్ బంద్ ని విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి గోపినాథ్, నాయకుడు కాంతయ్య, సీఐటీయూ జిల్లా నాయకుడు కావేరి రవి, వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు రాతిపల్లి నగేష్, సిహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీశ్రీ సద్గురు సేవలల్ గారి జయంతి రోజున ప్రభుత్వం పూర్తి సెలవు దినంగా ప్రకటించాలి.

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్.



నిర్మల్ ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి )

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సద్గురు సేవలాల్ జయంతి ఫిబ్రవరి 15న ఆప్షనల్ హాలిడే కాకుండా, పూర్తి సెలవు దినంగా ప్రకటించాలి అని గోవింద్ నాయక్ అన్నారు...ప్రభుత్వం తక్షణమే స్పందించి సెలవు దినం గా ప్రకటించి జీవో జారీ చేయాలని, యావత్ తెలంగాణ మొత్తం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు....ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంగం నాయకులు అడే గజేందర్ రోహిదాష్ రాము శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు

## రేపు ఉచిత కంటి శిబిరం..




జైపూర్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని భీమారం మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించనున్నట్లు క్లబ్ మెంబర్ చేకూర్తి సత్యనారాయణ రెడ్డి మంగళవారం తెలిపారు. మంచిర్యాల లయన్స్ క్లబ్, కరీంనగర్ రేకూర్తి కంటి ఆసుపత్రి సం యుక్తంగా నిర్వహించనిన్న ఉచిత కంటి శిబిరం ఉదయం 7 గంటల నుం చి 11 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, వివిధ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఆసుపత్రి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహి ంచి, కంటి చూపులో లోపం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని ఆయన తెలిపారు. కరీంనగర్ ఆసుపత్రికి తరలించేందుకు ఉచిత బస్సు, భోజన సౌకర్యం కల్పించడంతో పాటు తిరిగి భీమారం వచ్చేవరకు పూర్తి గా లైయన్స్ క్లబ్ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. కంటి సమస్య లతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## నూతన ఎస్సై ఎంపీడీవో పదవీ బాధ్యతలు స్వీకరణ





నేరడిగొండ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ):

నేరడిగొండ మండల నూతన ఎంపీడీవో గా కే రాజువిర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు, గతంలో బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో గా లక్ష్మణ్ ఇన్చార్జిగా వ్యవహరించారు, ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో రాజు వీర్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, మండల నాయకులు అధికారులు సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు, ఈ సందర్భంగా నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన లైసెటట్టి శ్రీకాంత్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఎస్సై కి పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, మండల ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మణ్, ఈజీఎస్ ఏపీఓ వసంతరావు, భీమ్రావు, ఎంపీడీవో సిబ్బంది పోలీస్ సిబ్బంది రైటర్ రాజు తదితరులు ఉన్నారు.

## ఛలో నల్లగొండ సభలో అనిల్ జాదవ్

నేరడిగొండ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ):



మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో భారీ బహిరంగ సభకు హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్.

## గాయపడిన యువకుడికి సహాయం

నేరడిగొండ ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి)



నేరడిగొండ మండ లంలోని బోథ్ రహదారిపై సాయం త్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తేజపూ ర్ గ్రామ పారిశుధ్య కార్మికుడు అనిల్ ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పడంతో తీవ్ర గాయాలయ్యాయని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తెలిపారు, ఉటావుటినా చేరుకొని అంబులెన్స్ ద్వారా రిమ్స్ కి తరలించి, మెరుగైన చికిత్స చేస్తున్నారని, తెలిపారు.

## పోలీసుల వైఫల్యమే అలేఖ్య హత్యకు కారణం-సిపిఎం



నిర్మల్ ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణంలో గల అంబేద్కర్ నగర్ నివాసి అలేఖ్య హాత్యగావించబడడానికి పోలీసుల వైఫల్యమే కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్ అన్నారు. అలేఖ్య కుటుంబాన్ని సిపిఎం జిల్లా కమిటీ పరామర్శించడం జరిగింది. పరామ ర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెన. సురేష్, మండల నాయకులు సుంచుల నారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐ టియు ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి మీనుగు కమల, అలేఖ్య కుటుంబ సభ్యులు తర్లపాడు మాజీ సర్పంచ్ కట్ట శ్రీనివాస్,రాజు తదితరులు ఉన్నా రు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ మాట్లా డుతూ అలేఖ్య కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పు డు రాజి కుదిరించకపోతే ఈ హత్య జరిగేది కాదన్నారు. ఫిర్యాదు అనంత రము నిందితుడిపై నిఘా పెట్టకపోవడమే ఈ హత్యకు కారణం.అలేఖ్య కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి వెంటనే

## అంగన్వాడి కేంద్రంలో రాజకీయ నాయకుని బర్త్ డే వేడుకలు



**దేవరకద్ర, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి సెంటర్ లో సోమవారము అడ్డాకుల మండల జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి బర్త్ డే సెలబ్రేషన్స్ బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి అంగన్వాడి సెంటర్ టీచర్ కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ నిర్వహించారు. అంగన్వాడి బాల బాలికలకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు కేక్ కట్ చేసి తినిపించి బర్తడే సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయం గురించి ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతినీ వివరణ కోరగా అంగన్వాడి సెంటర్ లో ఎలాంటి పార్టీ నాయకుల బర్త్ డే సెలబ్రేషన్స్, పార్టీ కార్యక్రమాలు చేయరాదని ఈ విషయం గురించి పై అధికారికి నివేదిక పంపిస్తామని తెలిపారు.

## అదనపు కలెక్టర్ రెవెన్యూ బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అసదుల్లా

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి):**

వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు స్థానంలో మంగళవారం మొహమ్మద్ అసదుల్లా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అదనపు కలెక్టర్ కు ఎ.ఒ .భానుప్రకాష్ పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ అసదుల్ల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.అదనపు కలెక్టర్ గా పనిచేసిన ఎస్. తిరుపతి రావు కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కు బాధ్యతలు అప్పగించి కూర్చోబెట్టారు.

## పోలీస్ వారిని సన్మానించిన రాముడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 13:**

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం శాంతి నగర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రదీప్ కుమార్ ని మరియు అయిజ



పట్టణ నూతన ఎస్ ఐ బి,నరేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల,శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తోత్తినోని దొడ్డి గ్రామ ఎంపీటీసీ ఉమేష్ గౌడ, మాజీ సర్పంచ్ శివ కుమార్,ఎద్దుల రాముడు,బైరి శరణప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 13:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం కోదండపురం పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చిన ఎస్సై వి,రజిత నూతన బాధ్యతలు చేపట్టడంతో ఎర్రవల్లి మండలం సంబంధించినటువంటి కాంగ్రెస్ నాయకులు ఎస్సైని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అల్లబకాస్,కృష్ణ,శ్రీను, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## భూనిడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని భూనిడ్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు తరగతి గదుల్లో వెళ్లి బోధనచేయడం ఉపాధ్యాయులను ఆకట్టుకుంది.ఉపాధ్యాయు లై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింబ్యా నాయక్,అహమద్ అలీ,వెంకట్ రాంరెడ్డి,వరలక్ష్మి,శ్రీనివాస్, అనంతయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

**:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సిబ్బంది పనితీరు మారకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవు**

**ప్రభుత్వ వైద్యసేవలు ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సిబ్బంది పనిచేయాలి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**

నారాయణపేట జిల్లాలో డాక్టర్లు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు.మంగళవారం ఆయన నారాయణపేట జిల్లాలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పని చేస్తున్న ఏ ఎన్ ఎం, సెకండ్ ఏ ఎన్ ఎం లు సమయ పాలన పాటించడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అదే మళ్ళీ పునరావృతమైనా, సిబ్బంది పనితీరు మారక పోయినా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి మెడికల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.వద్దూరు పరిధిలోని మొత్తం 11 సబ్ సెంటర్లలో 14 మంది ఏ ఎన్ ఎం లు ఎన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అందరూ చాలా అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నా.. వైద్య సేవల పరంగా అనుకున్నంత పని జరగడంలేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొందరు ఉదయం వచ్చి మధ్యాహ్ననికే ఇళ్లకు వెళ్ళిపోతున్నారన్నారు.ఇకపై వైద్యులు, సూపర్ వైజర్లు,ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్ ఎం ల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్ వైజర్లు పర్యవేక్షించాలన్నారు.గ్రామాల వారీగా ఏ ఎన్ సీ నమోదు ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల కోసం 102 వాహనం అందుబాటులో ఉంటుందా అని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని ఏ ఎన్ ఎం లను అడిగారు. ప్రతి నెలలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి ?.. గర్భిణీలను కాన్పుల కోసం ఏ ఆసుపత్రి కి పంపిస్తున్నారని ప్రశ్నించారు.హై రిస్క్ కేసుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.బర్త్ ప్లాన్ ఎలా చేస్తున్నారని, ప్రణాళిక ప్రకారమే చేయాలన్నారు. గర్భిణీల నమోదు తో పాటు కాన్పు జరిగే వరకు వారికి ప్రభుత్వ పరంగా అందించిన వైద్య సేవల వివరాలన్నీ రికార్డులో ఉండాలన్నారు. ఇమినైజేషన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు.మండలంలోని దమ్ గాన్ పూర్, రెనివట్ల గ్రామాలకు చెందిన గర్భిణీలకు ప్రైవేటు డెలివరీలు ఎందుకు అయ్యాయని, ప్రైవేట్ డెలివరీల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు.పల్లెర్ల, పెదిరిపాడు గ్రామాలకు సంబంధించి గత నెల ఎన్ని డెలివరీలు అయ్యాయని, ఈ నెలలో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ప్రైవేటు డెలివరీలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఎన్ సి డి కార్యక్రమంలో ఏఏ టెస్టులు చేస్తున్నారని, ఎన్ సి డి ఎంత వరకు వచ్చిం దన్నారు.ఎన్ సి డి లో బి.పి. షుగర్ టెస్టులు చేసిన తర్వాత పేషంట్ల ట్రీట్మెంట్ బుక్ లో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆర్ బి ఎస్ కే కార్యక్రమం కొనసాగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు .ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు,ఏఎన్ఎంలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# యువత ఎప్పుడు బిజెపితోనే

## నరేంద్ర మోడీ వెంటే

**– మహబూబ్ నగర్ నియోజకవర్గం ప్రేమ నగర్, లంకలపల్లి బీఆర్ఎస్ నాయకులు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ సమక్షంలో పెద్ద ఎత్తున పార్టీ లో చేరికలు**

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

అబద్ధపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 400 హామీల అమలుపై ప్రభుత్వానికి స్పష్టమైన వైఖరి లేదని బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ వలసల జిల్లా, కరువు జిల్లా పాలమూరు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని,6 గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నా రు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమ య్యాయి కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు రెండు కూడా ప్రజలను మోసం చేశాయి



పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారు.2024 బడ్జెట్ లో 6 గ్యారంటీల పై పెట్టిన నిధులతో 30% కూడా హామీలు అమలయ్యే అవకాశం లేదు.
కేటాయించిన బడ్జెట్తో లబ్దిదారుల సంఖ్య తగ్గించి తూతు మంత్రంగా హామీల అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా అనిపిస్తుందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేర్చాలని, మరోసారి మోడీ ప్రధాని కావాలని ప్రజలందరూ కోరుకుంటు న్నారన్నారు.తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు బీజేపీ గెలవబోతోం దని,కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేది మోడీనే పాలమూరులో రెండు పార్లమెంటు స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజన్న, పాండు రంగారెడ్డి, యు మోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, యాదయ్య, నారాయణపేట్ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ లలిత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ.రామ్ లాల్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**



నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఎచ్ ఓ గా ఎస్సై ఎ రామ్ లాల్ మంగళవారం రోజు బాధ్యతలు తీసుకోవడం జరిగిం ది. ఇతను ఇంతకు ముందు మహబూబ్నగర్ జిల్లా విఆర్ నుండి బదిలీపై మద్దుర్ ఎస్ ఎచ్ ఓ గా రావడం జరిగింది. ఇంతకుముందు ఉన్న ఎస్సై సురేష్ గౌడ్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ఎస్ ఎచ్ ఓగా వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ... మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిం చడానికి కృషి చేస్తానని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# గద్వాల మండలకి ప్రత్యేక ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన దానయ్య,హరీష్**

**గద్వాల్( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 13:**

జోగులాంబ గద్వాల్ జిల్లా లో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, పి డి ఎస్ యు హరీష్ విరు గద్వాల జిల్లా కలెక్టర్ బి ఏం, సంతోష్ కి, కాలేజీ మంజూరు విషయంలో వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ,జోగులమ్మ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కాలేదు అని తెలిపారు.జిల్లాల విభజన జరిగి దాదాపు ఏడు సంవత్సరాలు గడుస్తున్న గద్వాల్ మండలానికి జిల్లా కేంద్రానికి కలిపి ఒకటే జూనియర్ కళాశాల ఉండడం సిగ్గుచేటు అని అన్నారు.
గద్వాల మండలంలో దాదాపు 28 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ,గద్వాల మండలం నుండి ప్రస్తుత, గద్వాల ఎమ్మెల్యేకి రాజకీయ పునాదులు వేసిన గద్వాల మండలం ప్రజలు,మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్. ప్రస్తుతం గద్వాల జిల్లాకు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ను ఎన్నుకున్న గద్వాల ప్రజలు,కానీ వారినిగాలికి వదిలేశారు అని అన్నారు.
ప్రతి సంవత్సరం వివిధ గ్రామాల నుండి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు దాదాపుగా వందలా విద్యార్థులు ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంనికి మండల కేంద్రానికి కలిపి ఒకే ప్రభుత్వం జూనియర్ కళాశాల ఉండడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.
గద్వాల మండల గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలకు ఫీజులు కట్టలేక విద్యార్థులు జిల్లా కేంద్రంలో తాపీ మేస్త్రి, పెయింటింగ్,ప్లంబర్, వివిధ రంగాలలో కూలీలుగా విద్యార్థులు పనిచేస్తున్నానరని అన్నారు.ఎందుకంటే తమ గ్రామాలకు దగ్గరలో కాలేజీలు ఉన్నట్లయితే ఆ యొక్క కాలేజీలకు వెళ్లి మంచిగా చదువుకునేవారు కానీ అలాంటి పరిస్థితి లేదు కాబట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచన చేసి కాలేజీలను గద్వాల్ మండలనికి మంజూరు చేయాలని కలెక్టర్ నీ కోరడం జరిగింది.వచ్చే వార్షిక విద్యాసంస్థల నుంచి గద్వాల మండలానికి ప్రత్యేక ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు హరి,గోపాల్, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.



# 16న దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి.

**సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి.**

**-సిఐటియు మండల కన్వీనర్ గా ఎండి మాలిక్ భాష**

**మానవపాడు, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 13.**

ఫిబ్రవరి 16వ తేదీ శుక్రవారం రోజు జరిగే దేశవ్యాప్త సమ్మె-మరియు గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మంగళవారం ఏ వెంకటస్వామి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.మానవ-పాడు మండల కేంద్రంలో, జరిగిన సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చారని, ఈ సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొనాలని తెలిపారు.



బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు నష్టం చేస్తుందని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26 వేల రూపాయల నిర్ణయించాలని అన్నారు. కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.రైతులకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలని 200 రోజులకు పని దినాలను పెంచాలని రూ 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.
రాజ్యాంగ రక్షణ కోసం కార్మిక వర్గ హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో మానవపాడు మండలంలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
సమావేశ అనంతరం సమ్మెకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు.
సమావేశంలో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపా ధ్యక్షులు మాలిక్ భాష, అంగన్ వాడి యూనియన్ నాయ కులు సుమిత్ర, కృష్ణవేణి, జయమ్మ, విమలమ్మ, శ్రీలత,ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, అచ్చన్న, మహబూబ్ బాషా, భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, సివిల్ సప్లై హమాలీ సంఘం నాయ కులు, అల్లిపీర, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.
మానవపాడు మండలం సిఐటియు నూతన కమిటీ ఎన్నిక మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.**సిఐటియు మండల కన్వీనర్ గా మాలిక్ భాష,** కో కన్వీనర్ గా ఆది లక్ష్మి, సభ్యులుగా నీలమ్మ,ఈశ్వర్, రఫీ, లాలు, జే కృష్ణ, మరియు రాజు లను ఎన్నుకున్నారు.

# రైతు వ్యతిరేకి ప్రధాని మోడీ

**వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన**




**తొర్రూరు, ఫిబ్రవరి 13 ( ప్రజాజ్యోతి ):** దేశ రాజధాని ఢిల్లీలో రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న దేశ ప్రధాని మోడీ తన రైతు వ్యతిరేకి స్వభావాన్ని బయట పెట్టుకున్నాడని సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు లు ఆరోపించారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు లో భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంచంపల్లి వీరన్న అధ్యక్షత వహించగా విశ్వేశ్వరరావు, రవి,అశోక్,సాయిలు మాట్లాడుతూ, గత రైతు ఉద్యమ సమయంలో దేశ ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసనగా ఢిల్లీకి తరలివస్తున్న రైతులను అడ్డుకోవడం సరికాదన్నారు. రోడ్డుమీద గుంతలు తవ్వటం,ఇనుప కంచెలు వేయటం, సిమెంటు నిర్మాణాలు చేపట్టటం దేశ రాజధాని సరిహద్దులు నేడు శత్రు దేశ సరిహద్దుల వలె మార్చారని వారు ఆరోపించారు. రైతు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని, మంత్రి కొడుకును అరెస్టు చేయాలని తదితర డిమాండ్లపై సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని మద్దతుగా మంగళవారం తొరూరులో రైతు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ సర్కార్ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉత్తరాది రాష్ట్రాల రైతులకు కల్పిస్తున్న అవరోధాలను ఆటంకాలను వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి గతంలో మాదిరిగా దేశమంతా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ముందుగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా బయలుదేరిన రైతులు కూరగాయల మార్కెట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడి నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి,ఎండి యాకూబ్, ఊడుగుల రాములు, ఉడుగుల లింగయ్య, సోమిరెడ్డి సగ్గం యాకయ్య, చిర యాకయ్య, గణపురం లక్ష్మణ్, దర్గయ్య, సాయి మల్లు, గజ్జి యాకయ్య వెంకటేశ్వర్లు తొట్టె హరీష్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, గద్దల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## గార్ల మండల నూతన ఎంపిపిగా బట్టు నాగరాజు

**సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**గార్ల, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** స్థానిక మండల కేంద్రములో ఎంపిడిఒ కార్యాలయంలో ఎన్నికల అధికారి మహబూబాబాద్ జిల్లా ఆర్డిఒ అలివేలు సమక్షంలో జరిగిన ఎన్నికలలో 8 మంది ఎంపిటీసిలు బట్టు నాగరాజును ఎంపిపిగా ఎన్నుకోవడం జరిగింది. మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా మాజీ ఎంపీపీ శివాజీ చౌహన్, సీతంపేట ఎంపీటీసీ శ్రీమతి గుండెబోయిన నాగమణి ఎన్నికకు గైర్హాజరయ్యారు.. వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ రావు ప్రతిపాదించగా మాలోత్ వెంకట్ లాల్ బలపరచగా మిగిలిన ఎంపీటీసీలు అంతా మద్దతు తెలపడంతో శేరిపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ బట్టు నాగరాజును గార్ల ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన ఎంపిక అయ్యిన ఎంపీపీ తో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గార్ల మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, మండల నాయకులు భూక్యా నాగేశ్వరరావు, యాకుబ్ పాష, బాధావత్ రవి, బానోత్ హాతిరామ్, సాగర్, ఇస్లావత్ రావుజీ, గార్ల ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు ఎంపీపీ ఎన్నిక సందర్భంగా గార్ల ఎస్సై జీనాత్ కుమార్, బయ్యారం మండల ఎస్సై ఉపేందర్ డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు, ఎంపీడీవో కార్యాలయ పరిసరాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు.

## విద్యార్థి కుటుంబానికి చేయూత



**తొర్రూరు, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి ) :** తొర్రూరు మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న అదే గ్రామానికి చెందిన కిన్నెర జంపయ్య ఆదివారం ఈతకు వెళ్లి మృత్యువాత పడడంతో మంగళవారం వారి కుటుంబానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పది వేల రూపాయల నగదు, క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి జంపయ్య కుటుంబాన్ని ఆదుకోవడం నా బాధ్యతగా భావించి ఈ ఆర్థిక సహాయాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హరికృష్ణ చారి, వెంకన్న, రత్నశేఖర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సుగుణమ్మ, హేమలత, యాకుబి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడదాం

**వెంకటాపురం ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు సంయుక్తంగా ఎ.కె ఘనపూర్ మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు చౌలం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్లాస్టిక్ ను నిషేధిద్దాం..కాలుష్య నియంత్రణకు పాటుపడదాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొద్దిరోజుల్లో జరగనున్న మహాకుంభమేళా మేడారం సమ్మక్క,సారలమ్మ జాతర సందర్భంగా ప్లాస్టిక్ మహమ్మారిని వినియోగించకుండా కాలుష్యం నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.మంగళవారం వారాంతపు సంత కావడంతో సంతకు వచ్చిన ప్రజలతో పాటు చిరు వ్యాపారులకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## అతివలకు అండ ఆరోగ్య మహిళా క్లినిక్

**వెంకటాపురం ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం గ్రామీణ ప్రాంతానికి చెందిన మహిళలకు ఆరోగ్య మహిళా క్లినిక్ అండగా నిలుస్తోందని వైద్యాధికారి భవ్య శ్రీ అన్నారు. మంగళవారం వెంకటాపురంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో క్లినిక్ ను నిర్వహించారు.పలు గ్రామాలకు చెందిన సుమారు 82 మందికి వైద్య సేవలు అందించారు.రక్తనమునాలను సేకరించి పరీక్షించారు. సాధారణ రుగ్మతలుగా నిర్ధారించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.17 మంది రక్త నమూనాలను మెరుగైన పరీక్షల కోసం జిల్లా కేంద్రం ములుగు పంపినట్లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక, కర్షకుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: పాలడుగు భాస్కర్**

**గార్ల, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో ఈ నెల 16 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు అధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు.వ్యవసాయ రంగంలో నూతన విప్లవాన్ని తీసుకువచ్చేందుకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఆహార ధాన్యాల పంటతో పాటు వ్యాపార పంటలను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనుల లో కొలతలు లేకుండా కేరళ రాష్ట్ర తరహా లో కనీస కూలీ 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టే విధానాన్ని బిజెపి రద్దు చేయడం దారుణం మండిపడ్డారు. జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేసి తక్షణమే అమలు చేయాలన్నారు.పదేండ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం పెరిగిందని, పెట్టుబడి దారుల సంపద పెరిగిందని, కార్మికుల సంపద తగ్గిందని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల నియంత్రణ చట్టం ఉండగా బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసిందని, ప్రభుత్వ రంగం వాటాలను అమ్మడం కాంట్రాక్టు, ఓట్ సోర్సింగ్ ఉద్యోగాలు అమలు చేస్తున్నారని అన్నారు. బలవంతంగా దేశ ప్రజలపై మతత్వాన్ని రుద్దుతున్నారని మండిపడ్డారు.దేశ వ్యాప్త సమ్మెకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడం జరిగిందని, అఖిల భారత రైతు సంఘాలు,కార్మిక సంఘాల పిలుపు మేరకు జరగనున్న సమ్మె,గ్రామీణ బంద్ లో కార్మికులు, కర్షకులు,సాధారణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు బండ్ల అప్పిరెడ్డి,భూక్యా హరి,మౌలానా,జడ శ్రీను, లల్లు,నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్, సర్వర్,వీరాస్వామి, ఇస్తారి,బిక్షం,కార్మికులు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్వీ, విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్

**శాయంపేట ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పర్యటన సందర్భంగా విద్యార్థి నాయకులు బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ డివైఎఫ్ఐ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ మంద సురేష్ ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆకుతోట భాను ప్రసాద్ లను శాయంపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి తమ కస్టడి లో ఉంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలంలోనే విద్యార్థి నాయకులకు భయపడి అరెస్టు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడ కూడా లేదని రెండు నెలల కాలంలోనే విద్యార్థులకు భయపడితే రాబోయే ఐదేళ్లు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. మేడి గడ్డ పరిశీలనకు వస్తున్న రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తా ఉండవు కబడ్దార్ బిడ్డ అని సవాల్ విసిరారు. అతి త్వరలోనే నీ పాలన విద్యార్థుల చేతుల్లోనే అంతమవుతుంది అన్నారు. రాబోయే ఎంపీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా పాలన చేయాలని అన్నారు.

## దారుణ హత్యలతో ఏజెన్సీలో ఉలికిపాటు

***మంత్రాల నెపంతో పట్టపగలే ఇద్దరి దారుణ హత్య**
***దర్యాప్తు చేస్తున్నాం గూడూరు పోలీసులు**



**గూడూరు ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి )** పట్టపగలే కొడుకు తల్లిలా దారుణ హత్యలు ఏజెన్సీ గూడూరు ప్రాంతంలో ఉలిక్కిపాటును కలగజేసాయి. మంత్రాల నేపంతో ఓ తల్లి కొడుకు లు మంగళవారం దారుణ హత్యకు గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బోలె పల్లి గ్రామానికి చెందిన శివరాత్రి కుమారస్వామి అదే గ్రామానికి చెందిన ఆలకుంట్ల సమ్మక్క తన కుటుంబం పై మంత్రాలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని కుమారస్వామి పెద్ద కొద్ది రోజుల క్రితం బొల్లపల్లి గ్రామాన్ని విడిచి గూడూరు మండల కేంద్రంలోని గొల్లగూడెం కు వలస వచ్చి అక్కడే నివాసం చేస్తూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఈ క్రమంలో సమ్మక్క కుటుంబం పై కక్ష పెంచుకున్న కుమారస్వామి మంగళవారం గూడూరు మండల కేంద్రంలో ఆలకుంట్ల సమ్మక్కతో(60) పాటు ఆమె కుమారుడు సమ్మయ్య(40) కనిపించడంతో పాత కక్షలు గుర్తు చేసుకుని ఇదే అదునుగా చేసుకొని ఇనుప రాడ్ తో దారుణంగా హత్య చేశాడు. దీంతో ఒక్కసారిగా ఏజెన్సీ ప్రాంతంలో కలకలం సృష్టించింది. పోలీస్ స్టేషన్లో నిందితుడు లొంగి పోయినట్టు సమాచారం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సమాచారం.

## కుష్టు వ్యాధి వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన

**డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎల్లయ్య**



**గార్ల, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** గార్ల మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాల యందు కుష్టి వ్యాధి పక్షోత్సవాల్లో భాగంగా ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయుల సమక్షంలో కుష్టు వ్యాధిపై అవగాహన 85 మంది విద్యార్థులకి అవగాహన కల్పించడం జరిగింది . వ్యాధి లక్షణాలు మొదటి లక్షణం పాలిపోయిన ఎరుపు రంగు మచ్చ .స్పర్శ కూలిపోయిన మచ్చలు రెండోది నరాలలో బలహీనత ఉండడం మూడో లక్ష్యం పై లక్షణాలు ఉన్న ప్రతి వ్యక్తి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్ కలవాల్సినటువంటి అవసరం ఉన్నదని ఈ మచ్చలకు ఉచితంగా మందులు ఇవ్వబడతాయని, జ్వరం వస్తే మందులు ఎలా వాడుతారో ఒక మచ్చ శరీరం పైన వస్తే మందులు వాడాల్సిన అవసరం ఉందని మచ్చల రోగం అనేది కూడా ఒక సామాన్యమైన వ్యాధి ఈ వ్యాధి పైన చాలా అపోహలు ఉన్నాయని కావున ప్రజలు అర్థం చేసుకొని మచ్చల రోగము సామాన్యమైన రోగమే అని గ్రహించాలని కోరుకుంటున్నామని త్వరగా శరీరంపై మచ్చ వస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చి డాక్టర్ గారికి చూపించుకొని మందులు వాడినట్లయితే అంగవైకల్యం రాకుండా నివారించుకోవచ్చునని, కావున ప్రజలు దురద లేని మచ్చ నొప్పిలేని మచ్చ మనల్ని ఏమీ అంటలేదు కనుక మనం ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని భావించవద్దని, నొప్పిలేని మచ్చ దురద లేని మచ్చ స్పర్శ లేని మచ్చ చాలా ప్రమాదకరమైనదిగా భావించాలని అలా భావించని యెడల ఒక మచ్చ రెండు మచ్చల నుండి ఐదారు మచ్చలు వచ్చి మైకో బాక్టీరియం లేప్రే అనే సూక్ష్మ క్రిమి నరాల్లో చేరి నరాలను తెంపేస్తుందని అప్పుడు అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ శరీరం పైన ఏ రకమైనటువంటి మచ్చలైన దగ్గరున్న డాక్టర్ దగ్గర చూపించుకుని మందులు వాడాల్సిందిగా కోరుతున్నామని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎల్లయ్య కోరారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు హాజరై కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ కాంపిటీషన్లో ప్రతిభ కనబరిచిన 9వ తరగతి విద్యార్థి



**గూడూరు ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించబడిన ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ కాంపిటీషన్స్ లో భాగంగా జమాండ్లపల్లి పాఠశాలలో నిర్వహించిన పోటీలలో మన పాఠశాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గూడూరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థి దేవేందర్ పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు . ఇందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చీర బిక్షపతి గెలుపొందిన విద్యార్థి దేవేందర్ ను మరియు ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు ఎం శరత్ బాబు ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థి దేవేందర్ ను అభినందించారు .ఇందుకు కృషిచేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు శరత్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

## టిఎన్జీఓస్ కేంద్ర సంఘం నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నాంపల్లి టిఎన్జీఓస్ భవన్ లో టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో నూతన డైరీ,కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు,జిల్లా కార్యదర్శి మేడిచైతన్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. శ్రీవాణి,రాష్ట్ర అన్ని జిల్లాల అధ్యక్షకార్యదర్శులు సెంట్రల్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియల కోసం రూ 10 వేల ఆర్థిక సాయం

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ కి చెందిన నరసింహ(46) అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు.అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న నరసింహ భార్య,కొడుకు, ఆర్థిక పరిస్థితిబాగా లేదు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని ధీనస్థితి చూసి స్థానిక యువకులు ఈ సమాచారాన్ని మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకి తెలిపారు. దీనికి స్పందించిన ఆయన మంగళ వారం 35 మంది గ్రూప్ సభ్యుల సహకారం తో, దహన సంస్కారాల నిమిత్తం రూ 26 వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుమారుడు రాజేష్ కు అందచేశారు. తమకు ఆర్థిక సహాయం అందించినందుకు మృతు డి కుటుంబ సభ్యులు మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు ఉదారి సత్య నారాయణ యాదవ్, వెంకటరమణ, నరేష్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ ఈటెల రాజేందర్‌కు కేటాయించాలి

***ఎల్వీ చిన్నారావు**

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** మల్కా జిగిరి ఎంపీ టిక్కెట్‌ను బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ కు కేటాయించా లని జాతీయ వైద్య కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఎల్వీ చిన్నారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం న్యూ మిర్జాలగూడలోని ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడు తూ...బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి ఈటెల రాజేందర్ కు మంచి జనాదరణ ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి టిక్కెట్ ను బిజెపి అధిష్టానం ఈటెల రాజేందర్ కు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ఉపా ధ్యక్షులు హుస్సేన్, శంకర్, రాష్ట్ర అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, కార్యదర్శి నాగేష్, కళాకారులు రాజేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్ ను సందర్శించిన కార్పొరేటర్

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి చౌరస్తాలోని గాంధీ పార్క్ ను సోమవారం స్థానిక కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ పరిశీలించారు. పార్క్ లో చెత్త చెదారం ఉందని వచ్చిన ఫిర్యాదు కు ఆయన స్పందించారు కార్పొరేటర్ వెంటనే ఎస్ ఫ్ ఏ ఎల్లయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ ను గాంధీ పార్క్ కు పిలిపించి అక్కడ ఉన్న చెత్తను తొలగింప చేశారు. ఇదే పార్క్ లో ఉన్న వెటర్నరీ ఆసుపత్రి డాక్టర్ స్వాతి వినతి మేరకు కార్పొరేట ర్, నూతన వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయించా రు. గాంధీ పార్క్ గోడలకు వెంటనే మెష్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్ర మంలో వెటర్నరీ డాక్టర్ స్వాతి,సునీల్ యాదవ్, ఎల్లయ్య రమేష్, రవి, పరమేష్, శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16 జరిగే గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలి

ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్, రైతు సంఘాల రాష్ట్ర నాయకులు కొల్లూరు రాజయ్య, మంగ నరసింహులు, కాంగ్రెస్ కిసాన్ సంఘ్ నాయకుడు గాదె సోమిరెడ్డి సంయుక్తంగా పిలుపునిచ్చారు. రైతు కార్మిక, సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మంగళవారం ఆలేరు పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జరిగిన ఎస్కేయం, కార్మిక సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్, బిజెపి కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న పాలన విధానాలు పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనవని, దేశంలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న తలపెట్టిన ఈ సమ్మెను విజయవంతం చేయాలన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్, నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారని, దీనికి తోడు పరోక్షంగా జీఎస్టీ (గూడ్స్ సర్వీస్ టాక్స్) పేరుతో ప్రతి వస్తువుపై పన్నులు వేసి ప్రజలపై లక్షల, కోట్ల రూపాయల ఆర్థిక భారాలను మోపిందని ఆరోపించారు. రైతు వ్యతిరేక 3 చట్టాలను తెచ్చి దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి, రైతుల పట్టా భూములను దౌర్జన్యంగా లాక్కొని వారి భూముల నుండి వెళ్లగొట్టి వారి భూములలో కూలీలుగా పనిచేసే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. 13 నెలలుగా ఎస్కేయం పోరాటాల ఫలితం గానే మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతు చట్టాలను రద్దు చేస్తున్నామని చెప్పిన వాటి అమలుకు ఇప్పటివరకు నోచుకోలేదని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాక పోగా నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి చనిపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని, అక్రమంగా రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని, విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకుంటున్నామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి వాటి



స్థానాలలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చి దేశ కార్మిక వర్గాన్ని, యాజమాన్యం దోపిడికి గురయ్యేలా లేబర్ కోడ్లను సవరించిందని అన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె లో ప్రతి పౌరుడు, రైతు, కూలీ, కార్మికుడు, కష్టజీవి, పేదలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, మేధావులు, సబ్బండ జాతి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియు ఎస్సై జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు ఇక్కిరి సహదేవ్, బర్మ బాబు, తమ్మిడి అంజయ్య, చీర బోయిన కొమరయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, రైతు సంఘం జిల్లా నాయకుడు చిగుళ్ల లింగం, తెడ్డుఅంజయ్య తదితరులు ఉన్నారు.

## చింతల యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేత

భువనగిరి ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతిన్యూస్)

ఈనెల 16,17,18 తేదీలలోగుజరాత్,రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరుగు 19వ,జాతీయ అంతర్ జిల్లాల జూనియర్,అథ్లెటిక్స్ మీట్ తో పాల్గొను యాదాద్రి జిల్లా క్రీడాకారులకు మంగళవారం జిల్లా



కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చింతల యువసేన ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను చింతల యువసేన అధ్యక్షకార్యదర్శులు కుతాడి సురేష్ వల్లపు విజయ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అంతర్ జాతీయ,స్థాయిలో పథకాలు సాధించి,జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోచ్ కోనేటి గోపాల్ జూనియర్,కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి చింతల యువసేన సభ్యులు,మోతే,మనోహర్ నాగారం నరేష్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## బండి బిక్షం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

అడ్డగూడూరు ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్:

అడ్డగూడూర్ మండలం లక్ష్మిదేవికాల్వ గ్రామం లో బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బండి భిక్షం అనారోగ్య కారణం



గా మరణించారు వారి పార్థివా దేహానికి పూలమాల వేసి నీవల్లర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామక్రిష్ణ రెడ్డి వారితో పాటు ఎంపీపీ దర్శనలా అంజయ్య బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పొన్నాలవెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ బాలెంల అరవింద బి ఆర్ ఎస్ వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు చెరుకు మధు, పోలేపాక అబ్బులు, నాగయ్య డాక్టర్, వెంకన్న మారోజు, సిహెచ్ పరశురాములు, చిగుళ్ల వీరయ్య, కొలుగూరి రాములు, జి సామేలు, పాక మల్లయ్య, దుంపల బిక్షం, పరిపాటి వెంకటేష్,సురేష్, వంగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నలగొండ భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):

కృష్ణ కృష్ణాజిల్లాలో తెలంగాణ వాటా పై స్పష్టత కోరుతూ భారత రాష్ట్ర సమితి నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మంగళవారం ఆలేరు మండలం నుండి బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. భారీ బహిరంగ సభకు బయలుదేరే ముందు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మాట్లాడుతూ రెండు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు కు కృష్ణా జలాల పంపిణీ బాధ్యతలు అప్పగించి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో నీటి ఎద్దడి ఎదురుకోనున్నదని, భవిష్యత్తులో తెలంగాణకు కృష్ణా జలాలు దక్కకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలతో తెలంగాణ నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. కెసిఆర్ ఆధ్వర్యంలో కృష్ణా జలాల సాధనకే జరుగుతున్న ఈ బహిరంగ సభతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలని, కెసిఆర్ పై అక్షపూరితంగా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

కోదాడ టౌన్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

కోదాడ మండలంలోని ఎర్రవరం గ్రామంలో శ్రీ దూబగుంట లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లడం ఈ





ప్రాంత వాసులకు శుభసూచకమని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. చారిత్రాత్మక ఆలయాలను ప్రభుత్వం పరిరక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ స్థానిక అధికారులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి): ఐదు సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమితి సమావేశం మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో కాశపాక దయాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అన్ని రంగాలలో వెనుకబడ్డారని ఇప్పటికి దళితులపై వివక్ష కొనసాగుతూనే ఉందని అన్నారు. దళితులకు ఉద్దేశించిన పథకాలలో అర్హులైన దళితులకు న్యాయం జరగడం లేదని విమర్శించారు. 2018 నుండి నేటి వరకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల కాలేదని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు గత ప్రభుత్వాలు విడుదల చేయలేదని అన్నారు. ఐదు సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ నిధులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి ఇప్పటికీ నిధులు అందలేదని, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూములు,




నివేషణ స్థలాలు ఉచితంగా ఇచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ డి హెచ్ పి ఎస్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కట్ల యాదగిరి, ఇంజ హేమలత, రాజు, మూల పోశయ్య, దుడ్డు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యా సామాగ్రి అందజేసిన పెండెం కృష్ణ కుమార్

ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి): నాలుగు పర్యాయాలు ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన సమాజ సేవకుడు, ప్రముఖ కళాకారుడు,




రచయిత డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి, ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగ్స్ అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఉన్నత పాఠశాలకు దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్లు, వాటర్ క్యాన్లు, ఆట వస్తువులు వాలీబాల్, చెస్ బోర్డు, స్కిప్పింగ్ రూప్స్, బాల్స్, క్రికెట్ బ్యాట్, వరల్డ్ మ్యాప్, గోడ గడియారాలు అందజేశారు.

ఈ సందర్భంగా స్కూలు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి మాట్లాడుతూ తమ స్కూలుకు విద్యాసామాగ్రి అందజేసినందుకు డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడా సామాగ్రి, దేశభక్తిని పెంపొందించేందుకు దేశ నాయకుల పటాలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలు, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులు అందించడం ఎంతో సంతోషకరమని అన్నారు. దాతలు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందజేస్తున్నందుకు పాఠశాల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహ్మద్ కాజా అలీ, హరినాథ్ రెడ్డి, వేణు, శేఖర్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, స్వర్ణలత, కవిత, మీరా, వేణు, మహమ్మద్ సలీం తదితరున్నారు

## కార్పొరేట్ విధానాలతో రైతులకు పేదలకు నరకం చూపిస్తున్న మోడీ

### ఇంటింటి ప్రచారం లో భాగంగా ఆలేరులో ఎండి జహంగీర్.

ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ విధానాలతో దేశంలో రైతులు పేద ప్రజలు నరకం అనుభవిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలేర్ పట్టణంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా



కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలైన ఆదాని, అమ్మానీలకు దేశ సంపదను దోచిపెడుతూ పేదలను మరింత పేదలుగా తయారు చేస్తున్నదని అన్నారు. గతంలో తీసుకువచ్చిన రైతన్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించిన సందర్భంగా రైతులపై పలు కేసులు నమోదు చేసిందని, వాటిని వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చిన మోడీ వాటిని అమలు చేయకపోవడంతో రైతాంగం కదము తొక్కిందని, ఢిల్లీకి వస్తున్న రైతులపై నాటి చార్జి భాష వాయు ప్రయోగాలతో వారిని అడ్డుకుంటూ అంచి వేయడానికి ప్రయత్నం చేస్తున్నదనీ దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న రైతులపై దాడి చేయడం నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తొత్తిగా మారిందనానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలని ప్రశ్నించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రధాని మోడీకి పరాభవం తప్పదని అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలోని సుభాష్ నగర్, ఆదర్శనగర్ కాలనీలో గడపగడపకు తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు రేషన్ కార్డులు లేవని, అద్దె ఇల్లుల్లో ఉంటున్నామని ఇంటి స్థలాలు కావాలని, మురికి కాలువల నిర్వహణ, దోమల, కోతుల, కుక్కల కట్టడికి మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం తమ పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు ఎంఎ ఇక్బాల్, మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, నాయకులు సూదగాని సత్య రాజయ్య, ఘనగాని మల్లేష్, మోడీ గాడి రమేష్, తాళ్లపల్లి గణేష్, భువనగిరి గణేష్, కాసుల నరేష్, చెన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లమల్ల కృష్ణారెడ్డి చూపు కాంగ్రెస్ వైపు...?

### ముఖ్య అనుచరులతో చలమల్ల సమావేశం..?

### ఎన్నికల తరువాత బిజెపిలో కనిపించని చలమల్ల...

### బిజెపి " గామ్ చలో " కు చల్లమల్ల దూరం

### భువనగిరి ఎంపీ లేదా జడ్పీ చైర్మన్ స్థానాలపై ఆశలు..!

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం బిజెపి నాయకుడు చలమల కృష్ణారెడ్డి చూపు కాంగ్రెస్ వైపు మళ్ళినట్టు తెలుస్తుంది. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరి భువనగిరి ఎంపీ, లేదా జడ్పీ చైర్మన్ పదవులను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణ ఎన్నికల తర్వాత ఆయన పార్టీకి అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. పార్టీ కార్యక్రమాలలోనూ పాల్గొనకుండా సైలెంట్ గా మారిపోయారు. దీనితో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు ప్రజలు ఆయన పార్టీ మారుతారని అనుమానాలను వ్యక్తం చేస్తూ వచ్చారు.



చల్లమల్ల కాంగ్రెస్ పార్టీలో ఉండి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ బిజెపిలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అధిష్టానం కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో అప్పట్లో బీజేపీలోకి వెళ్లారు. మునుగోడు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన చలమల కృష్ణారెడ్డి ఆ పార్టీలో ఇప్పుడు సైలెంట్ గా మారిపోయారు. చలమల్ల కృష్ణారెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గస్థాయి ముఖ్య అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. వారి అభిప్రాయాలను ఒక్కొక్కరిగా విన్నారు. బిజెపిలో ఉండాలా లేక కాంగ్రెస్ పార్టీలోకి వెళ్దామా అంటూ వారిని ప్రశ్నించారు. గత రెండు నెలలుగా ఆయన పార్టీ మార్పుపై నియోజకవర్గంలో చర్చలు సాగుతున్నది. ఎన్నికల తర్వాత ఆయన పార్టీ కార్యక్రమాలలో ఎక్కడా కనిపించక పోవడం కొంత అనుమానాలకు దారి తీసింది. ఇటీవల భారతీయ జనతా పార్టీ చేపట్టిన "గామ్ చలో అభియాన్" కార్యక్రమంలో ను పాల్గొనలేదు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి మళ్ళీ మునుగోడు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటుండడంతో చలమల్ల కృష్ణారెడ్డి పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గొంగిడి మనోహర్ రెడ్డి స్వయంగా చలమల్ల కృష్ణారెడ్డి సొంత గ్రామం సర్వేల్, మల్లారెడ్డిగూడెం గ్రామాలలో లో కూడా గొంగిడి మనోహర్ రెడ్డి గామ్ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనితో బిజెపి కార్యకర్తలు, మునుగోడు నియోజకవర్గం ప్రజలు సైతం చలమల్ల కృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాలలో ఎందుకు పాల్గొనడం లేదని చర్చను లేవనెత్తారు. పార్టీ మారాలని ఆలోచనతోనే కృష్ణారెడ్డి కార్యక్రమా లలో పాల్గొనడం లేదనే చర్చ జరుగుతున్నది. దీనిని నిజం చేస్తూ చలమల కృష్ణారెడ్డి నేడు తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**భువనగిరి ఎంపీ... లేదా జెడ్పీ చైర్మన్ గా అవకాశం..?**

చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే భువనగిరి పార్లమెంటు స్థానము లేదంటే జడ్పీ చైర్మన్ పదవిని ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చలమల కృష్ణారెడ్డి కి తన కున్న పాత పరిచయాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను కలిసి నట్టు తెలుస్తుంది. వారితో పార్టీ మార్పుపై చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. వారి అనుమతి తోనే బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారబోతున్నట్లుగా తెలుస్తుంది.

## నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను,అందుకోనున్న జిల్లా అభ్యర్థులు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి న్యూస్)

నేడు బుధవారం నాడు సాయంత్రం 4.00 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా



పోలీస్ కానిస్టేబుల్,ఎక్సైజ్, అగ్ని మాపక,రవాణా,జైళ్లు శాఖలకు సంబంధించి జిల్లాకు చెందిన 438 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజే యనున్న నేపథ్యంలో వీరందరిని రేపు ఉదయం 9.00 గంటలకు భువనగిరి జూనియర్ కాలేజీ నుండి పది బస్సులలో హైదరాబాద్ పంపేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే తెలిపారు.మంగళవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో అయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి,జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్,జిల్లా ఫైర్ ఆఫీసర్ జయకృష్ణ,అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. అభ్యర్థులు వెళ్లి, వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు,తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## 32వార్డ్ అధ్యక్షులు గా ఉడుత సిద్దులు నియామకం

భువనగిరి ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి న్యూస్)

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో 32వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా ఉడుత సిద్దులును కార్యదర్శిగా జహంగీర్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మమ్మల్ని నమ్మి మా పై నమ్మకంతో వార్డు అధ్యక్ష కార్యదర్శిలుగా నియమించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. అలాగే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఎమ్మెల్యే సారథ్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మునీర్.వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఒత్తిడికి గురికాకుండా మంచి ఫలితాలను సాధించాలి

– జెడ్పిటిసి మేక విజయ సంతోష్




రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13 : రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మంచి ఫలితాలను సాధించాలని జడ్పిటిసి మేక విజయ సంతోష్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష అట్టలను పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా, పరీక్షల సమయంలో మనోధైర్యంతో రాసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. మంచి ఫలితాలను సాధించినప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాం, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఆదర్శ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, ఉపాధ్యాయులు చిన్నప్ప, సుష్మ, జ్యోతి, దాముల, జైనుల్, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ప్రవీణ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై దాబాల జోరు

– రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరంగా సేల్

– ఫలితంగా రోడ్డు ప్రమాదాలు

– పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు






బిచ్కుంద ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని 161 జాతీయ రహదారి వెంట దాబాలలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం మద్యం దుకాణాలు, బార్లకు, అనుమతులు ఇవ్వకపోయినా అంతకుమించి అమ్మకాలు దాబాలలో జరుగుతున్నాయి.కేవలం ప్రయాణికుల వాహనదారుల ఆకలి తీర్చేందుకు ఏర్పాటైన దాబాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి.పగలు రాత్రి తేడాలు లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు దర్జాగా కొనసాగిస్తున్నారంటే హైవేపై మద్యం అమ్మకాలు ఏ విధంగా కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.జుక్కల్ నియోజకవర్గం పరిధిలోని 161 జాతీయ రహదారి సుమారు 75 కిలోమీటర్ల పొడవు ఉంది.మహారాష్ట్ర సరిహద్దు లోని సలబత్పూర్ గ్రామం నుండి మొదలుకొని నిజాంసాగర్ మండలం వెలగనూరు వరకు నియోజకవర్గంలో జాతీయ రహదారి ఉంది. ఈ జాతీయ రహదారిపై ఇప్పటికే చాలావరకు మేజర్ యాక్సిడెంట్లు జరిగాయి. అయినప్పటికిని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికి ఇలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అటు అప్కారి శాఖ అధికారులు ఇటు పోలీసులు పట్టించుకోకపోవడంతో మద్యంతోపాటు ,మంచింగ్ కూడా కొదవ లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయి.దబాలలో ఇచ్చే ఆమ్యామ్యాలకు ఆశపడి పట్టించుకోకపోవడంతో మద్యం విక్రయాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.ఈ నేపథ్యంలోనే అర్ధరాత్రి అపరాత్రి తేడా లేకుండా. ధాబాల వద్ద ఎలాంటి నిబంధనలను పాటించకుండా పెద్ద పెద్ద లారీలు, కంటైనర్లను ఆపి డ్రైవర్లుమద్యం సేవిస్తున్నారు.దాంతో వారు మద్యం మత్తులో నిద్రమత్తులో వాహనాలు నడిపి, ప్రమాదాలకు కారణమవుతున్నారు.ఈ విషయం అధికారులు తెలిసినప్పటికిని పట్టించుకోకపోవడం గమనార్హం.రోడ్డు భద్రత వారోత్సవాల సమయంలో మాత్రమే జిల్లా అధికార యంత్రాంగానికి, వైద్యా ఆరోగ్య శాఖకు, రవాణా శాఖకు, రోడ్డు భవనాల శాఖకు, జాతీయ రహదారి అథారిటీ బాధ్యులకు నియమ నిబంధనలు గుర్తుకు వస్తాయి.ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం ట్రాఫిక్ రూల్స్,సేఫ్టీమేజర్స్ గుర్తుకు వస్తాయంటే అతిశయోక్తి కాదు. దాంతోనే జాతీయ రహదారిపై ఎన్ని ప్రమాదాలు జరిగిన ఎన్ని ప్రమాదాలు జరిగిన ఎవరు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు 161 జాతీయ రహదారిపై ఉన్న దాబాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాలువలు ఇలా.. సాగునీరు అందేది ఎలా..?

– అద్వన్న పరిస్థితిలో కౌలాస్ నాల ప్రాజెక్టు కాలువల దుస్థితి



బిచ్కుంద ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) దశాబ్దాల కాలంగా ఎడారులుగా మారిన భూములకు సాగునీరు అందించి సస్యశ్యామలంగా చేయాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన సాగునీరు ప్రాజెక్టులపై గత ప్రభుత్వం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులకు శాపంగా మారింది. మండలంలోని కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని సావర్గవ్ గ్రామ సమీపంలో 1998లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభానికి నోచుకున్న కౌలాస్ ప్రాజెక్టు పై గత పాలకుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారింది.ఒకవైపు కౌలాస్ ప్రాజెక్టు గేట్ల లీకేజీ ల ద్వారా నీరు వృధాగా పోతుంటే,మరోపక్క ప్రాజెక్టు నుండి భూములకు సాగునీరు అందించే పంట పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. కాలువలు నామరూపాలు కోల్పోయి, పూడిక, పిచ్చి మొక్కలు పెరిగిపోయి కాలువల రూపాలు పూర్తిగా కల్పించకుండా తయారయ్యాయి. ఇవి వంటకాలువ లేనా? అనే దుస్థితి తలెత్తింది. జుక్కల్ బిచ్కుంద మండలాలలో 9000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రాజెక్టు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ప్రాజెక్టు గత పాలకుల అధికారుల నిర్లక్ష్యం కంటికి స్పష్టంగా కనిపిస్తుంది.ప్రాజెక్టులు నీళ్లు ఉన్నప్పటికీ పంట కాలువలు పూడుక పోయి చివరాయకట్టు వరకు నీరు అందడం గగనంగా మారింది. దశాబ్దాల కాలంగా ఈ కాలువలు బాగు చేయకపోవడంతో ప్రాజెక్టును నమ్ముకుని బ్రతుకుతున్న రైతుల బ్రతుకులు ఎడారిగా మారిపోయాయి. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న జుక్కల్ నియోజకవర్గానికి చెందిన సొంత నాయకులు ఈ ప్రాజెక్టు విషయంపై పట్టించుకోకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచారంగా మారింది.తొమ్మిది వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన ఈ ప్రాజెక్టు కేవలం ప్రస్తుతం కేవలం రెండు వేల ఎకరాలకు కూడా సాగు నీరు అందడం లేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది.ముఖ్యంగా పంట కాలువలు పూర్తిగా నామరూపాలు లేకుండా తమ స్థితిని కోల్పోయాయి.దీనివల్ల పంట పొలాలకు సాగునీరు అందడం సాధ్యం కావడం లేదు.కొంతమంది ఆర్థికంగా ఉన్న రైతులు వేసుకొని పంటలు పండించుకుంటుండగా, మరికొంతమంది రైతులు వర్షాధారం పైన పంటలు పండించుకుంటూ జీవనం వెల్లదీస్తున్నారు.కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువు తీరడంతోసాగునీటి ప్రాజెక్టులకు మోక్షం లభిస్తుందేమోనని రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఈ ప్రాజెక్టుపై దృష్టి పెట్టి గేట్ల లీకేజీలకు మరమ్మత్తులు చేయించడంతోపాటు శిథిలావస్థకు కాలువలను బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు.

### లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్

## ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహణ



కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13. మంగళవారం మాచారెడ్డి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల నరసింహారెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తొమ్మిదో వర్ధంతి సందర్భంగా మాచారెడ్డి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇందులో జనరల్ ఫిజీషియన్ డెంటిస్ట్ కంటి పరీక్షలు నిర్వహించి వారికి సరిపడా మందులు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సుమారు 500 మంది గ్రామస్తులు హెల్త్ క్యాంప్ ను వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తన ట్రస్టు ద్వారా ఇంతటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నా ముత్యాల నరసింహారెడ్డి ని గ్రామస్తులు మరియు నాయకులు అభినందించారు.

## పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 13. బీబీపేట్ మండలంలోని మాందాపుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు నెల రోజుల పాటు తన సొంత డబ్బులతో అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు,సామాజికవేత్త అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని కష్టపడి చదివి రాబోయే పరీక్షలకు సిద్ధం కావాలని మంచి ఫలితాలు సాధించాలని అయన కోరారు ఉత్తమ ఫలితాలు సాధించాలని 10 వ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న తరుణంలో విద్యార్థులు పరీక్షల విషయంలో ఎలాంటి భయాందోళన చెందకుండా ఏకాగ్రతతో ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షించేందుకు,విద్యార్థులు చదువు పై దృష్టి నిలిపేందుకు ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చడానికి సాయంత్రం వేళ అల్పాహారం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు ప్రధానోపాధ్యాయులు సారయ్య మాట్లాడుతూ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు దాత నాగరాజ్ గౌడ్ తన సొంత డబ్బులతో అల్పాహారం అందిస్తానని ముందుకురావడం అభినందనీయమని పాఠశాల తరుపున ధన్యావాదాలు తెలుపుతున్నామన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వహీద్, పవన్, కృష్ణ, విజయానంద్,సులోచన, బాబు, రామారావు, శ్యామ్ పాల్గొన్నారు

### మంగళవారం సందర్భంగా

## శ్రీ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 13. జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది నేటి అన్నదాతలుగా బొడ్ల రాజమౌళి లక్ష్మి ల కుమారులు అమర్నాథ్ భారతి,శ్రీకాంత్ శ్రీవిద్యలు దంపతులు ముందుకు రావడం జరిగింది. ఆలయంలో పూజల అనంతరం సోమతీర్థాన్ని భక్తులందరికీ అందజేయడం అన్నదానానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.అన్నదానానికి ముందుకు వచ్చిన దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.నేటి అన్నదాన కార్యక్రమంలో 250 కి పైగా భక్తులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్కి ఆలయ సేవా సమితి సభ్యులు ఎర్రం చంద్రశేఖర్ కొమిరిశెట్టి దిగంబర్ విజయ్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ చంద్రకళ జ్యోతి లు పాల్గొనడం జరిగింది.

## భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– జల శాఖ సహాయ సంచాలకులు సతీష్ యాదవ్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 13 భూమ్మీద పడే ప్రతి వర్షపు నీటి బొట్టునూయి ఒడిసిపట్టుకుని భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు సతీష్ యాదవ్ అన్నారు. భూగర్భ జల శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు క్రింద భూగర్భ జలాల నిర్వహణ, నియంత్రణ, స్థిరమైన అభివృద్ధి అంశాలపై మంగళవారం మాచారెడ్డి మండలం భవానిపేట లో నిర్వహించిన అవగాహన సదస్సులో మాటాడుతూ నీటిని పొదుపుగా వాడుకుంటూ భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా నీటి ఆవశ్యకత, భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదలకు తీసుకోవలసిన పద్ధతులు, వాల్టా చట్టం, తదితర అంశాలపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,, జిల్లా పశు వైద్య అధికారి సింహారావు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజు, ఎంపీటీసీ, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### హనుమాన్ వెంకటేశ్వర

## దేవస్థానం నేడు దుకాణాల సాముదాయాల వేలం

– ఈవో ప్రభు గుప్తా

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 13. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర దేవస్థానం యొక్క దుకాణాల సముదాయాలను అక్కాపూర్ రోడ్డు వైపు ఉన్న 20 దుకాణాలలో 18 దుకాణాలకు 14-2 -న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా దుకాణాలను వేలంకు ఆలయం తరఫున తెలపడం జరిగింది. బహిరంగ వేలంలో పాల్గొనేవారు. పదివేల రూపాయలు చెల్లించవలెను. లక్ష రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను అదేవిధంగా ఈ యొక్క దుకాణాలను రెండు సంవత్సరాలు మాత్రమే చెల్లుబాటు అయ్యే విధంగా వేలం వేయబడుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రభు గుప్తా తెలిపారు. మిగతా వివరాలకు దేవస్థానం నందు సంప్రదించగలరని పత్రిక ద్వారా తెలిపారు.

## పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ






బిచ్కుంద ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ ల జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి ఎంపీ అభ్యర్థి పైడి ఎల్లారెడ్డికార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలల్లో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. క్రీడలలో పాల్గొంటే ఆరోగ్యంగా శారీరకంగా మానసిక ఉల్లాసంగా ఉంటారని తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఉండి జాతీయ స్థాయిలో అడడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే నేను ఎంతో మందికి సహాయం చేశానన్నారు. క్రీడాల్లో పాల్గొని మన ప్రాంతానికి మన రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలనికొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి శ్రీనివాస్ , కళాశాల సిబ్బంది స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ తహశిల్దార్ బదిలీ



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13 : రెంజల్ మండల తాహ సిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వహించినటువంటి రామచందర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీ అయ్యారు. మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది పలువురు తాహసిల్దార్ రామచందర్ కు పూలమాల శాలువాతో సన్మానం చేపట్టారు. తాసిల్దార్ గత మూడు సంవత్సరాల నుండి రెంజల్ మండలంలో సేవలను అందించాడు. తాసిల్దార్ రామచందర్ ను నిజాంబాద్ కలెక్టర్ రేటుకు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు. రెంజల్ తాసిల్దారుగా జక్రాన్ పల్లి మండలానికి చెందినటువంటి ఎంకే అలిం బాధ్యతలను చేపట్టనున్నట్లు తాహాసిల్దార్ తెలిపారు.

### సంత్ సేవాలాల్ స్మారక

## క్రీడా పోటీలను విజయవంతం చేయండి

సిరికొండ,ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ని పురస్కరించుకుని నిర్వహించబోయే సంత్ సేవాలాల్ స్మారక క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని బంజారా మండల కమిటీ అధ్యక్షులు లస్కర్ తెలిపారు. మంగళవారం మండల బంజారా భవనం నందు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ లో ప్రభుత్వం బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని 15వ తేదీ అధికారికంగా సెలవు దినంగా ప్రకటించడం చాలా గొప్ప విషయమని, అదే రోజు భోగ్ బండార్ కార్యక్రమం కూడా నిర్వహించుకోవడం సంతోషకరమని ఇందుకుగాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు అనంతరం సంత్ సేవాలాల్ మారక వాలీబాల్ టోర్నమెంట్లు మండలంలోని అన్ని తాండాల యువకులు అన్ని గ్రామాలలో యువకులు పాల్గొనవచ్చు అని ఎందుకు గాను ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని కోరారు ఈరోజు నుండి ఈరోజు నుండి వాలీబాల్ టోర్నమెంట్ ఎంట్రీ ఫీజులు బంజారా భవనం నందు తీసుకోబడతాయని తెలిపారు. మండలంలోని తాండ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు లస్కర్, పంది మడుగు రామ్ చందర్, ఉపాధ్యక్షులు భూక్య గణేష్, మాలవత్ చందర్, మలవత్ బాలకిషన్ నాయక్, జరుపుల ప్రతాప్, రామ్ రెడ్డి, బాణావత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇన్స్పైర్ అవార్డ్స్‌లో రాష్ట్రస్థాయికి

## ఎంపికైన అక్కాపూర్ విద్యార్థులు

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇన్స్పైర్ అవార్డ్స్ లో పాఠశాలకు చెందిన





ఇద్దరు విద్యార్థు లు సంజన వైష్ణవి వీరిచే ప్రదర్శించబడ్డ రెండు ప్రయోగాలు రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం గమనార్హం మొత్తం జిల్లా నుండి ఎనిమిది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అందులోనుంచి రెండు ఒకే పాఠశాలకు చెందినవి కావడం విశేషం విద్యార్థులకు ఈ ప్రయోగాలు చేపట్టడంలో సహకరించిన గైడ్ టీచర్ సిహెచ్ సుస్మిత మేడం ని పాఠశాల హెచ్ఎం మంజుశ్రీ మేడం ని గ్రామస్తులు ఎంపీటీసీ బట్టలతా రమేష్ మాజీ సర్పంచ్ గడ్డం మమతా బాబు నాయకులు బాలచంద్రం, వెంకటరెడ్డి, దేవచారి, తదితరులు పాఠశాల హెచ్ఎం మంజుశ్రీ మేడం ని ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాలకు వచ్చి అభినందించారు.

### జాతీయస్థాయి గణిత శిక్షణకు

## జిల్లా నుండి ముగ్గురు ఎంపిక



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 13. గుజరాత్ లోనీ గాంధీ నగర్ ఐఐటీలో ఈనెల 13 నుండి 17 తేదీల్లో నిర్వహిస్తున్న జాతీయస్థాయి గణిత శిక్షణకు కామారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు గణిత ఉపాధ్యాయులను తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ ద్వారా ఎంపికయ్యారు. ఈ శిక్షణలో వారు గణితాన్ని అనుభవ పూర్వక అభ్యసనం అనే అంశంపై శిక్షణ పొందనున్నారు. శిక్షణలో రాష్ట్రవ్యాప్తంగా 99 మంది గణిత ఉపాధ్యాయులు శిక్షణ పొందనున్నారు. కామారెడ్డి జిల్లా నుండి డి. మనోహర్ ( జి. ప. ఉ. పా. రెడ్డిపెట్), వి. రామకృష్ణ (జి. ప. బాలుర ఉ. పా. చిన్నమల్లారెడ్డి), కె. రాఘవేందర్ రావు ( జి. ప. ఉ. పా. గోపాల్ పేట్) ఈ 5 రోజుల శిక్షణ కు ఎంపికై పాల్గొంటున్నారు. ఈ శిక్షణ తర్వాత ఈ అంశాలను వీరు పాఠశాల స్థాయిలో సృజనాత్మతను, తార్కిక ఆలోచనలను పెంచే విధంగా జిల్లాలో అమలు చేయబోతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సెక్టోరియల్ అధికారులు, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తాడ్వాయి శ్రీనివాస్, టీ.ఎం.ఎఫ్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి రామారావు ,కోశాధికారి నరేందర్ తదితరులు అభినందించారు.

## రుద్రారంలో ఉపాధి హామీపై గ్రామ సభ

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి). ఎల్లారెడ్డి మండలంలోని



రుద్రారం గ్రామంలో, మంగ ళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి గిరిధర్ అధ్యక్షతన ఉపాధిహామీపై గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి బాల్ రాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన బృందం ఇచ్చిన నివేదికను గ్రామ సభలో సమర్పించారు. ఇట్టి నివేదికలను ప్రజావేదికలో చదివి వినిపించడం జరుగుతోందని, ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ గ్రామ సభలో ప్రత్యేక అధికారి గిరిధర్ , ఎంపిపి మాధవి బాల్ రాజ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సిద్దు, ఈ జి ఎస్ టిఎ జయశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ హాసన్, గ్రామ పెద్దలు , ఉపాధి హామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత విలేకరిపై మట్టి మాఫియా దాడి

- అక్రమ మట్టి తరలింపు వార్త రాసిన విలేకరిపై విచక్షణారహితంగా దాడి
- దాడి చేసి మంచినీళ్లు ఇవ్వని పైశాచికత్వం
- బూతు మాటలతో చిత్రహింసలు పెట్టిన మట్టి మాఫియా గ్యాంగ్
- వ్యతిరేక వార్తలు రాసే విలేకరుల అంతూ చూస్తామంటూ బెదిరింపులు
- మా వెనుక నాయకులు, అధికారులు ఉన్నారంటూ వెకిలి నవ్వులు





ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక / కుకూనూర్ పల్లి : అక్రమ మట్టి తరలింపులకు పాల్పడుతున్న మట్టి మాఫియా గ్యాంగ్ ఓ విలేకరిపై విచక్షణారహితంగా దాడి చేసిన అమానుష సంఘటన కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం జరిగింది. కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన ముస్త్యాల యాదగిరి ప్రస్తుతం కలం నిఘా దినపత్రిక లో విలేకరిగా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన "నోట్ల కట్టలవుతున్న మట్టి కుప్పలు" అనే శీర్షికతో అక్రమ మట్టి తరలింపుకు సంబంధించిన వార్తను పత్రికలో రాశాడు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ కు సంబంధించిన వంతెన నిర్మాణ పనులలో భాగంగా తీస్తున్న మట్టిని అక్రమంగా కొంతమంది రియల్టర్లు వెంచర్లకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ మట్టి వ్యాపారానికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకున్న యాదగిరి వార్తను ప్రచురించడంతో వారి దందాకు అడ్డొస్తున్నారనే కారణంతో మంగళవారం మధ్యాహ్నం తిమ్మారెడ్డిపల్లె శివారులో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముస్త్యాల యాదగిరిని అడ్డుకొని విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో యాదగిరి నడవలేని పరిస్థితిలో కూలబడిపోయాడు. ఎండలో దాహంతో బాధపడుతున్న యాదగిరి నీళ్లు ఇవ్వాల్సిందిగా కోరినా కులం పేరుతో ఇష్టం వచ్చిన బూతు మాటలు తిడుతూ పైశాచికంగా ప్రవర్తించారు. మా దందాకు అడ్డు వచ్చే ప్రతి విలేకరిని ఇలాగే కొడతామని, మా వెనక నాయకులు, అధికారులు అండగా ఉన్నారని ఎవరు ఏమి పీకలేరంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం అతడిని వారి ద్విచక్ర వాహనం మీద కూర్చోబెట్టుకొని ఎవరూ లేని ప్రదేశంలోకి తీసుకువెళ్లి చంపుతామంటూ హత్యాయత్నానికి పాల్పడగా అందులో ఒకరు, ఇద్దరు వారించి అతనిని తీసుకువచ్చి వెలికట్ట గ్రామ శివారులోని పెట్రోల్ పంపు వద్ద వదిలి పెట్టి వెళ్ళిపోయారు. తనపై దాడి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు, సహచర జర్నలిస్టులకు తెలపడంతో అందరూ కలిసి యాదగిరి కి అండగా నిలిచి కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టు యాదగిరి పై జరిగిన దాడిని టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంగాచారి తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుపై దాడి చేసిన ప్రతి ఒక్కరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



కొల్చారం, ప్రజాజ్యోతి : అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ విజయవెంకట్ గౌడ్ దంపతుల కుమారుడు సంతోష్ కుమార్ గౌడ్ కోరుకున్నారు . అమ్మను న మ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 7 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సంతోష్ కుమార్ గౌడ్ చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషే క,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్ర మంలో రేణుకా, సునంద, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, కిరణ్ గౌడ్, అరుణ్ గౌడ్, సత్యనారాయణగౌడ్, ఆంజనేయులు, యాదగౌడ్,సం ఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెరుమాండ్ల నర్సాగౌడ్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య ఆదేశాల మేరకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెరుమాండ్ల నర్సాగౌడ్ ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గోర్ల అయిలేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. కాగా రాష్ట్రస్థాయిలో బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, బీసీలను సంఘటిత పరిచి చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తానని రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా తన వంతు సేవలు అందజేస్తానని పెరుమాండ్ల నర్సాగౌడ్ తెలిపారు. అనంతరం తనపై నమ్మకంతో తనను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి అయిలేష్ యాదవ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, దరిపెల్లి చంద్రం, అనంతోజు నరసింహ చారి, నారోజు రత్నయ్య చారి, లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దర్గా ఉత్సవలలో పాల్గొని దర్శించుకున్న టిఎస్ఐడిసి మాజీ చైర్మన్



**జహీరాబాద్, ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ ఝరాసంగం మండల్ బర్దిపూర్ గ్రామంలో జరుగు తున్న షాను రిమామ్ సాహెబ్ దర్గా ఉత్సవం సందర్భంగా సోమవారం దర్గా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రాత్రి బర్దిపూర్ మహారాజ్ అప్పతో కలిసి టిఎస్ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ చాదర్ పూలమాలలు సమర్పించి దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపిటిసి మాజీ సర్పంచ్ మజర్, నవీద్, గోవర్ధన్ రెడ్డి, చిలేపల్లి మైనారిటీ యువ నాయకుడు ఆరిఫ్ తో సహా బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు భారీగా బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండల పరిధిలో నుంచి భారీగా నల్గొండ బహిరంగ సభకు బయలుదేరిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం నల్గొండలో కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం చలో నల్గొండ కేసీఆర్ భారీ బహిరంగ సభకు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఆధ్వర్యంలో తరలి వెళ్లినారు. బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన వారు ఎంపీటీసీలు శంకర్, బస్వరాజ్, తాజా మాజీ సర్పంచులు చిన్న పటేల్, విజయ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ నాయకులు జగదీష్, కిష్టయ్య, పెంటారెడ్డి, సతీష్ పర్వే జ్ తదితరులు ఉన్నారు.

## నల్గొండ బహిరంగ సభకు వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు

ఝరాసంగం, ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి న్యూస్)మండల కేంద్ర ఆయా గ్రామాల నుంచి తెలంగాణ రాష్ట్రం కోసం నల్గొండ బహిరంగ సభకు వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు మంగళవారం తెలంగాణ నీటి జలాల కోసం మాజీ సీఎం చంద్రశేఖర్ రావు తెలంగాణ ముద్దుబిడ్డ చేస్తున్న మహోద్యమంలో గొంతులో గొంతుమవుదాం మన నీళ్లు మన హక్కు మళ్ళా జంగ్ చేద్దాం జాగ్ సైరన్ ముగిద్దాం అనే నినాదంతో సభకు భారీ సంఖ్యలో ఝరాసంగం మండల టిఆర్ఎస్ నాయకులు వెళ్లడం కృష్ణానది జలాలలోతెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం చలో నల్లగొండ సభ కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు నాయకులు సభకు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తాం



- ✻ జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో జిల్లా కానిస్టేబుల్ కి కాంస్య పతకం
- ✻ జిల్లా ఎస్.పి డా.బాలస్వామి

మెదక్,ప్రజాజ్యోతి: క్రీడాకారులకు శాఖ పరంగా సహాయ సహకారాలుంటాయని జిల్లా ఎస్పీ డా బాలస్వామి తెలిపారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్.పి 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో జిల్లా పోలీస్ సాయుధ దళ కానిస్టేబుల్ టి.ప్రభాకర్ గౌడ్ పాల్గొని కాంస్య పతకం సాదించిన సందర్భంగా కానిస్టేబుల్ టి.ప్రభాకర్ గౌడ్ ని శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ... జిల్లా పోలీస్ సాయుధ దళ కానిస్టేబుల్ టి.ప్రభాకర్ గౌడ్, గత డిసెంబర్ 30,31 లలో జి హెచ్ ఎం సి బాలయోగి స్టేడియం గచ్చిబౌలి, హైదరాబాద్ నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో మెదక్ జిల్లా తరపున 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి వెండి పతకం సాదించి 5 వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనాడని అలాగే ఈ నెల 8.నుండి 11 వరకు జి హెచ్ ఎం సి బాలయోగి స్టేడియం గచ్చిబౌలి, హైదరాబాద్ నిర్వహించిన 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో తెలంగాణా రాష్టం తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచి జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాదించి మే నెలలో శ్రీలంకలో జరగబోయే అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు దేశం తరపున పాల్గొనడానికి ఎంపికవడం జిల్లా మరియు రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమని అన్నారు. ఇక ముందు కూడా క్రీడా పోటీలలో పాల్గొని మరెన్నో పతకాలు సాదించి జిల్లా మరియు రాష్ట్ర పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అలాగే జిల్లా పోలీస్ శాఖ క్రీడాకారులకు క్రీడా పోటీలలో పాల్గొని పతకాలు సాదించడానికి అన్నీ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్ ,సాయుధ దళ డి.ఎస్.పి .రంగ నాయక్ ,తూప్రాన్ డి.ఎస్.పి యాదగిరి రెడ్డి, యం.టి.ఆర్ ఐ..నాగేశ్వర్ రావ్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16 గ్రామీణ దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

✻సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13:** ఫిబ్రవరి 16 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలుపునిచ్చారు. మంగళ వారం కౌడిపల్లి మండల mpo కరేముల్లా గారికి గ్రామ పంచాయితీ కార్మికులు ఫిబ్రవరి 16 నాడు జరిగే సమ్మె లో పాల్గొంటామని సమ్మె నోటీసు ఇవ్వడం,సమ్మె పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక, ప్రజా,రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 సమ్మె దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.కార్మిక చట్టాల మార్పు,ధరల పెరుగుదల ,కనీసావేతనం కార్మికులకు రూ,26/ వేలు చెల్లించాలని,గ్రామ పంచాయితీ సిబ్బంది ని పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,స్కీం వర్కర్ల ను పర్మినెంట్ చేయాలని,బడ్జెట్ కేటాయించాలని,రైతు,వ్యవసాయ చట్టాలను యదావిధిగా కొనసాగించాలని,ప్రభుత్వ సంస్థలను ప్రవేటు పరం చేయకుండా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ,ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16 సమ్మె జరుగుతుందన్నారు.ఈ సమ్మెలో మండలం లోని కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## సేవాలాల్ జయంతి ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిటీ బాధ్యులు



**జహీరాబాద్, ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం నాడు గిరిజనుల ఆరాధ్యదైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనిలో బంజారా భవన్ లో జయంతి వేడుక ఉత్సవాల ఏర్పాట్లను సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ బాణోత్ ప్రేమ్ సింగ్, ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ ల బృందం మంగళ వారం నాడు మధ్యాహ్నం పరిశీ లించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రేమ్ సింగ్, ఏఐబీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రేపు జరగబోయే ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను కన్నులపండువగా నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో భాగంగా సంస్కృతిక కార్యక్రమాలు, భారీ ర్యాలీని పట్టణ పరిధి నుంచి బజబజంత్రీలతో బంజారా భవన్ చేరుకుంటారని, అనంతరం సేవాలాల్ మహరాజ్ జాతికి చేసిన సేవలను స్మరించుకొని, ఆట పాటల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చెయ్యడం జరుగుతుందని, అనంతరం జిల్లా ఏఐబిఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తరపున భక్తులందరికి అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు హిరు రాథోడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు విజయ్ రాథోడ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ చవాన్, కేతవత్ మోహన్, రవీందర్ రాథోడ్ మాజీ సైనికుడు, సీను హోతి కె, రాజు పవార్, మోహన్ చవాన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమ్మె-గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** కేంద్రంలో అధికారం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫిబ్రవరి 16న జరుగు సమ్మె ను జయప్రదం చేయాలని కోరతూ హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, సంఘాలకు అనుబంధ యూనియన్గా ఉన్న మేము తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) స్థానిక సంస్థల్లో భాగమైన మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ పెంచి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలని కోరారు. పారిశుద్ధ్య పనుల ప్రైవేటీకరణ నిలిపివేయాలని మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెలోభాగస్వాములమౌతున్నామని అన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్డ్-పే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల నుండే ప్రతినెలా వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా 24 వేల 5 వందలు వేతనం చెల్లించాలన్నారు. 11వ పిఆర్సి కమిషన్ చైర్మన్ సిఫారసు చేసిన వేతనాలను జీఓ నెం.60 ప్రకారం 19 వేలు, రూ.22 వేల 9 వందలు, 31 వేల 40 రూపాయలను కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. జీహెచ్ఎంసిలో పనిచేస్తున్న కార్మికులందరికి కనీస వేతనం 24 వేలు ఇవ్వాలన్నారు.పారిశుద్ధ్య సేవల్లో ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించి రాంకీ తదితర ప్రైవేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులను పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. దహన సంస్కారాలకు 30 వేలు ఇవ్వాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి కోరారు. దీన్ని వాటర్ వర్క్స్ కార్మికులకు కూడా వర్తింపజేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్షిప్లు ఇవ్వాలని ఉన్నత చదువులకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సారయ్య, నాయకులు ప్రభాకర్ తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మన నీళ్ళు...మన హక్కు

మల్ల పోరు భాటలో నడుద్దాం
మరో ఉద్యమమై గర్జిద్దాం

**సిర్గాపూర్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం నుండి మంగళవారం నాడు మాజీ సీఎం కేసీఆర్ నల్గొండలో నిర్వహించే సభకు భారీగా భయాలు దేరిన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు,పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు, పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లగారి రాఘవ్ రెడ్డి మాట్లడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మన కృష్ణమ్మ మన నీళ్లను ఆంధ్ర రాష్ట్రానికి అప్పజెప్పడంతో కాంగ్రెస్ చేస్తున్న దురాచారాలను తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 24 గంటల కరెంటు బంద్ చేయడంతో కెసిఆర్ తెలంగాణ రైతాంగం కోసం నల్గొండ నుంచి ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని తెలుపడంతో మేమంతా కూడా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయత్వములో ఈ ఉద్యమంలో మేము కూడా రైతులకోసం ఉద్యమంలో పా ల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రంలో. భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరికార్, మండల అధ్యక్షులు సంజీవ్ రావు, వైస్ ఎంపీపీ ప్రయాగ్ బాయ్ మాధవరావు పాటిల్, కో అప్షన్ మెంబర్ బషీర్, మాజీ సర్పంచ్లు, పార్టీ గ్రామ అధ్యక్షులు ,ముఖ్య కార్యకర్తలు ధర్నాకు తరలి వెళ్తున్నామన్నారు.

## జహీరాబాద్ లో భారీ ప్రదర్శన సభ..

కార్మికులు కర్షకులు తరలిరావాలి
సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ పిలుపు



**జహీరాబాద్, ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి న్యూస్)** దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, కార్మికుల సమ్మెలో భాగంగా జహీరాబాద్ పట్టణంలో భారీ ప్రదర్శన సభ నిర్వహిస్తున్నట్లు ఈ ర్యాలీని సభను విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ప్రజలను కార్మికులను విజ్ఞప్తి చేశారు. మంగళవారం శ్రామిక్ భవన్లో గ్రామీణ బంద్,సమ్మెకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కార్మికులు కర్షకులు పేద ప్రజలకు సంబంధించి చట్టాలపై కేంద్ర ప్రభుత్వం గురిపెట్టి పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకు రావడం సరైనది కాదని చట్టాల రద్దు లేబర్ కోడ్స్ తీసుకురావడం ద్వారా కోట్లాదిమంది ప్రయోజనాలను కొంత మంది పెట్టుబడుదారులకు తాకట్టు పెట్టడం సరైనది కాదని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త బంధు సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర అండ్ మహేంద్ర, సీఐ ఆటోమోటివ్, రాక్ వూల్, మున్సిపల్, బీ సీ డబ్ల్యూ, తదితర పరిశ్రమలు, రంగాల సీఐటీయూ నాయకులు రాజిరెడ్డి, ఎల్లప్ప బాలరాజు శివరామరావు సందీప్ రెడ్డి, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్గొండకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి13** కృష్ణా జలాల హక్కుల పరిరక్షణ పేరిట నల్గొండ లో చలో నల్గొండ టిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ సీనియర్ నాయకుడు చిలుముల దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కౌడిపల్లి నుండి బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చలో నల్గొండ టిఆర్ఎస్ కార్యకర్తలతో వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ నాయకులు చిలుముల రాజిరెడ్డి గౌరెడ్డి శ్రీనివాసరెడ్డి యాదూల్ రాజు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలికి ఘన సన్మానం

కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డబ్ల్యూ ఈసీ కార్యక్రమంలో భాగంగా కొడంగల్ మండలము హస్నాబాద్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు కంతి లక్ష్మి నీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సహచర అధ్యాపకులతో కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్




డాక్టర్ జె రాజారాం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా అవార్డును అందుకోవడం చాలా గర్వకారణం అని అభినందిస్తూ విద్యార్థినీ విద్యార్థుల తో మాట్లాడుతూ %స్ఫూర్తి% కంతి లక్ష్మిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించాలని సూచించారు. అనంతరం కంతి లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తనకు సన్మానం చేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ , సమాజంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న వారి పట్ల చిన్నచూపు చూస్తున్నారని అలా చిన్న చూపు చూస్తే గ్రామాలలో, పట్టణాలలో, పారిశుద్ధ్య పనులు ఎవరు చేస్తారని ప్రశ్నిస్తూనే గ్రామాలలో,పట్టణాలలో పారిశుద్ధ్య పనులు నిలిపివేస్తే చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడతారని పారిశుద్ధ్య కార్మికులను చిన్న చూపు చూడరాదని సమాజంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉ ండేటట్లు చూసుకోవాలని , నాకెందుకులే అని అనుకోరాదని పరిసరాలు శు భ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటామని , పరిసరాల పరిశు భ్రత మన నుండే మొదలు కావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం , మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నల్లగొండ సభకు బిఆర్ఎస్ శ్రేణులు

పరిగి, ఫిబ్రవరి 13: (ప్రజా జ్యోతి)

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం పరిగి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేసీఆర్ భారి



బహిరంగసభ కు బయలుదేరారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఏయంసి చైర్మన్ సురేందర్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ మౌలానా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ కు తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

తాండూర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి:

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో నల్లగొండ సభకు తాండూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీగా తరలి



వెళ్లారు . రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణాజలాల పూర్తి హక్కులను కేంద్రానికి తాకట్టు పెట్టే దిశగా వెళ్లడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు తాండూరు మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో మంగళవారం రోజు చలో నల్గొండ కార్యక్రమాన్ని చేపట్టారు. మన ప్రాంతం నీళ్లు మనకే కావాలి ప్రాజెక్టులపై కేంద్రం పెత్తనమేంటని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేతృత్వంలో తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, తాండూరు పట్టణం , యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలారు. వివిధ గ్రామాల నుంచి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో కేసీఆర్ సభకు తరలివెళ్లారు.

ఈ కార్యక్రమంలో తాండూరు మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్, ఎంపీటీసీలు సాయిరెడ్డి, వసంత్ ,సీనియర్ నాయకులు రాంలింగారెడ్డి, మాజీ సర్పంచులు రాజప్ప గౌడ్, ఎత్తరి రాములు, దశరథ్, నాయకులు వీరేందర్ రెడ్డి, ఉమా శంకర్,ఎం.ప్రకాష్, వెంకట్రాములు గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆర్సీ గౌడ్, మాజీ ఉప సర్పంచులు జీవరత్నం, చిన్న మాధవరెడ్డి పలువురు నాయకులు తరలి వెళ్లారు.

## బషీరాబాద్ తహశీల్దార్ గా వెంకటేశం

బషీరాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి): బషీరాబాద్ మండల్ తహశీల్దార్ గా మంగళవారం రోజు వై, వెంకటేశం పదవి బాధ్యతలు చేపట్టారు, ప్రస్తుతం



బొంరాస్ పేట్ మండలంలో తాసిల్దారుగా పనిచేస్తున్న ఆయనను బషీరాబాద్ తాసిల్దారుగా బదిలీ చేశారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ఉత్తర్వులు ప్రకారం జారి చేయడం జరిగింది. ఇక్కడ తాసిల్దార్ గా ఉన్న వెంకట్ స్వామిని సంగారెడ్డికి బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలం వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉండి భూ సమస్యలపై ధరణిపై ఎటువంటి సమస్యలు రాకుండా వెనువెంటనే పేద ప్రజల సమస్యలు తీరుస్తామని పేర్కొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అరుణ గుప్త పై దాడి అమానుషం

కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అరుణ గుప్తా పై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు బాలేశ్వర గుప్తా వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం శివకుమార్ గుప్తా కార్యదర్శి మాలే లక్ష్మణ్ గుప్తా అడిషనల్ కార్యదర్శి కటకం వీరేందర్ గుప్తా ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని ఆరోపించారు. సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తుకాలలో మోసా లు జరిగితే గీట్టు గిట్టుబాటు ధర లభించకపోతే , చైర్మన్ కు సెక్రటరీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి, అక్కడ న్యాయం జరగకపోతే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దానికి సంబంధిత ఇతర శాఖల వారికి ఫిర్యాదు చేయాలి , ధర్నా మరియు నిరసనలు తెలియజేయాలనుకుంటే శాంతియుతంగా నిర్వహించాలి. .కానీ ఒక మహిళ అని చూడకుండా పాశవికంగా ప్రవర్తించడం, దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు. మహిళ అని కూడా చూడకుండా కొట్టుకుంటూ, ఈడ్చుకొని తీసుకురావడం అమానుషమైన చర్యని, దోషులు ఎవరైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇప్పటివరకు ఎందరో వివిధ రకాల రాజకీయ హోదాల్లో చైర్మన్ లు చేసిన వారు ఉన్నారనీ కానీ ఏ



మార్కెట్ చైర్మన్ పై కూడా ఈ విధంగా అక్రమంగా అమానుషంగా దాడి చేయలేదని అన్నారు. సమాజంలో భౌతిక దాడులు ఎవరు చేసినా కఠినమైన చర్యలు తీసుకొని రాబోయే రోజుల్లో ఎవరు కూడా దుస్సాహసానికి పాల్పడకుండా ప్రభుత్వం వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యులు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## విటమిన్ ఏ తో కంటిచూపు మెరుగు

### 9నెలల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు విటమిన్ ఏ మందు వేయించాలి

### చేవెళ్ల ఆర్డీవో సాయిరాం

### ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు మిటమిన్ ఏ చక్కల మందు పంపిణీ

### జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్

చేవెళ్ల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):

9 నెలల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు విటమిన్ ఏ చుక్కల మందు వేయించాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం తెలిపారు.



చేవెళ్ల మండలం కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో మంగళవారం జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్ తో కలిసి విటమిన్ ఏ చుక్కల మందును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ... విటమిన్ ఏ వేయించడం వల్ల పిల్లల కంటి చూపు మెరుగు పడుతుందని తెలిపారు. కంటిచూపు దెబ్బతినకుండా ఉండడానికి విటమిన్ ఏ చుక్కల మందు వేయించాలని సూచించారు. పిల్లలకు తినిపించే ఆహారంలో విటమిన్ ఏ తక్కువగా ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్ మాట్లాడుతూ..చిన్నారులకు విటమిన్ ఏ మందు వేయడం వల్ల రోగ నిరోధక శక్తి మెరుగుపడటంతో పాటు ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. విటమిన్ ఏ లోపం కారణంగా రేచీకటి సమస్య వచ్చే ప్రమాదం ఉందని, విటమిన్ ఏ లోపం తీవ్రంగా ఉంటే..రెటీనా, కార్నియా దెబ్బతింటుందన్నారు. చిన్నారుల్లో విటమిన్ ఏ లోపం ఉంటే ఎదుగుదల సరిగ్గా ఉ ండదని, చిన్నారులు కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉ ందన్నారు. ఈనెల 13 నుంచి 18 వరకు మిటమిన్ ఏ చక్కల మందు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గోపాల్ రెడ్డి, సంతోష మయూరి, ఎంఎల్ హెచ్ పీ డాక్టర్ వేదశ్రీ, ఎన్ పీహెచ్ఏ స్వర్ణలలిత, అంగన్వాడీ టీచర్లు ప్రవీణ, ఉమారాణి, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో రెసొనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):

మంగళవారం విడుదల్కెన ఐఐటి,ఎన్ఐటిలలో ప్రవేశానికి సంబందించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ తొలివిడత పరీక్ష ఫలితాలలో రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు, హైదరాబాద్,విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన తో చరిత్ర సృష్టించారు.ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఇఐటి,మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లను తయారు చేయడంలో రెసొనెన్స్ జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్. రెసొనెన్స్ జూనియర్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పరీక్షలో అత్యుత్తమ స్కోర్ సాధించారు.టాప్ స్కోర్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను వారి తల్లితండ్రులు,ఉపాధ్యాయుల సమక్షంలో మాదాపూర్ లోని రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో ఈ సందర్భంగా రెసొనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు సత్కరించారు.ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జేఈఈ పరీక్షలో రెసొనెన్స్ అద్భుత ఫలితాలను సాధించిందన్నారు.



ఇది రెసొనెన్స్,విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు ఒక అఖండ విజయం అని ఉన్నారు.

## ఏసిబి వలలో అవినీతి చేప

### 10లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహశీల్దార్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా(శామీర్‌పేట) ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 13 :

మేడ్చల్ మల్కాజ్‌గిరి మండలం శామీర్‌పేట్‌లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం తహశీల్దార్



తోడేటి సత్యనారాయణ డ్రైవర్ పి.భద్రి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కుకున్నారు. జిల్లా., ఎ సి బి అధికారులు, సి ఐ యు, ఫిర్యాదుదారు మొవ్వా రామశేషగిరిరావు మై హోమ్ భూజా, గచ్చిబౌలి, హైదరాబాద్ నివాసి నుండి రూ.10,00,000/- (రూ. పది లక్షలు రూపాయలు) లంచం డిమాండ్ చేసి నగదును స్వీకరించినప్పుడు, అధికారులు డ్రైవర్ ని పట్టుకున్నారు. రామశేషగిరిరావు భూములకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ కోసం ఫైల్‌ను కలెక్టర్‌కు ఫార్వార్డ్ చేయడం కోసం 10 లక్షలు ల%శీ%చం అడిగినట్లు రామశేషగిరిరావు ఏ సీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా రంగంలోకి దిగిన ఎ సి బి అధికారులు నగదు మార్పిడి సమయంలో ఉన్న పళంగా డ్రైవర్ ని పట్టుకున్నారు. అతని వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్నారు. వెంటనే పట్టుకున్నా అధికారులు ఫినాల్ఫ్తలీన్ పరీక్ష చేయగా పరీక్షలో రెండు చేతులు పాజిటివ్‌గా తేలింది. తహశీల్దార్ తోడేటి సత్యనారాయణ ఆదేశాల మేరకే తాను లంచం తీసుకున్నట్లు నిందితుడు ఆఫీసర్-1 ముందు తహశీల్దార్ డ్రైవర్ భద్రి అంగీకరించాడు. శామీర్‌పేట తహశీల్దార్ తోడేటి సత్యనారాయణ ని అదుపులో తీసుకోని విచారణ చేపడుతున్నారు అధికారులు.

## ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఆరుగ్యారంటీలను అమలు చేస్తుంది గృహజ్యోతి పథకాన్ని పరిశీలించిన ఐ ఎన్ టి యు సి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి )

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఆరుగ్యారంటీలను అమలు చేస్తుంది గృహజ్యోతి పథకాన్ని పరిశీలించిన ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట విద్యుప ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత విద్యుత్తు గృహజ్యోతి పథక%శీ% దరఖాస్తులు దారులతో పరిశీలించి ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము మాట తప్పని మడిమతిప్పని ప్రభుత్వమని రేవంత్ రెడ్డి నాయకత్వన ఏర్పడిన ప్రజాపాలనలో ప్రతి పేదవాడికి స్వేచ్ఛగా మేలు జరుగుతుందని దొరల దోపిడి పాలన అంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు మన రాష్ట్రంలో ఇప్పటికే ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీ అమలు అవుతున్నాయని మహిళలకు ఉచిత బస్సు గ్యారంటీని చూసి బి ఆర్ ఎస్ నాయకులు బాధపడుతున్నారని ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారని అన్నారు సబ్ కా సాత్ అందరి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆటో కార్మికులకు కార్మికులకు కూడా మేలు రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడని భరోసా ఇచ్చారు ఆరు గ్యారెంటీ ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని రెండు లక్షల ఉద్యోగాలు భర్తీవలన నిరుద్యోగ యువత జీవితాలు బాగుపడతాయని ఇల్లు లేని నిరుపేదలకు గృహ జ్యోతి పథకము కూడా అందరిలో అమలు అయితదని రాబోయే ఇందిరమ్మ రాజ్యం సోనియా గాంధీ రాహుల్ గాంధీ




నాయకత్వం ఏర్పడుతుందని అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం మతోన్మాద ప్రభుత్వం ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి యువసేన గూడ సాయి ప్రవీణ్ గౌడ్ వాంబే మురళి మహిళా నాయకులు జై మంగ సులోచన తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్లగొండ

బషీరాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):

మన నీరు మనకే కావాలి ప్రాజెక్టులపై ఇతరుల పెత్తనం ఎందుకు అని తెలంగాణ ప్రదాత కేసీఆర్ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మంగళవారం రోజు తాండూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు



పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశానుసారం బషీరాబాద్ మండలం నుండి సభను విజయవంతం చేయడానికి నాలుగు బస్సులలో 210 మందితో బయలుదేరిన బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ, సొసైటీ డైరెక్టర్ నవీన్ రెడ్డి, బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి హుండీ దొంగ అరెస్ట్

### - రిమాండ్ కు తరలించిన పోలీసులు

తాండూర్ ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :

తాండూర్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీ దొంగతనం జరిగింది. దీంతో ఆ గ్రామస్తులు పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఎస్ఐ విటల్ రెడ్డి తన బృందంతో కలిసి వీరభద్ర స్వామి హుండీ దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై విటల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ శివారులోని వీరభద్ర స్వామి ఆలయంలో జరిగిన దొంగతనంలో ప్రధాన నిందితుడు రాథోడ్ సంతోష్ అనే వ్యక్తి తాండూర్ మండలం మిట్టబాస్పల్లి గ్రామానికి చెందిన వాడుగ గుర్తించమని చెప్పారు. హుండీ దొంగతనం చేసింది నేనే అంటూ నేరం అంగీకరించడంతో క్రైమ్ నెంబర్ 24/2024 యు /ఎస్ 457,380 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## గ్రామంలో తీరిన విద్యుత్ సమస్య

యాలాల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

మంగళవారం యాలాల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం గోవిందరావు పేట గ్రామానికి 30 ఏళ్ళుగా నెలకొని ఉన్న కరెంటూ సమస్య పరిష్కారమైనది.యాలాల గ్రామ సీనియర్ నాయకుడు పేరి




రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో కరెంటు సమస్యను స్థానిక %మీాూ% మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.వెనువెంటనే గ్రామానికి ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు .మంగళవారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి . కో అప్షన్ సభ్యుడు అక్బర్ బాబా,యాలాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయా,ఉపాధ్యక్షుడు గంతలా మొయిజ్ ,చిన్న, ప్రధాన కార్యదర్శి గంతల అహిమద్ యువజన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ నాయి,ఉపాధ్యక్షుడు యూ.శేఖర్,నాయకులు సంకారం లాలయ్య ,మౌలానా, షాబీర్,బోయిని ఆయ్యప్ప,శేఖర్ ,మోసీన్ నర్సింలు,ఉమేష్ ,తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలో కరెంటు సరఫరా పనులను స్థానికంగా ఉండి పర్యవేక్షించారు .ఈ సందర్భంగా గ్రామస్థులు %మీాూ% మనోహర్ రెడ్డికి స్థానిక నాయకుడు రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.30 ఏల కల సాకారమైనందుకు గోవిందరావు పేట ప్రజలు సంతోషం వేక్తం చేశారు.

## నల్లగొండ బహిరంగ సభకు తరలిన శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలు

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ నుండి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఆధ్వర్యంలో నల్లగొండ సభకు భారీగా తరిలిన బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్లు,బస్తీ అధ్యక్షులు,బీఆర్ఎస్



పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువ నాయకులు,మహిళా నాయకురాళ్లు.గచ్చిబౌలి ఓ ఆర్ ఆర్ వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బయలుదేరిన బస్సు లను ఎమ్మెల్యే తో పాటు పలువురు కార్పొరేటర్ లతో,డివిజన్ అధ్యక్షులతో,నాయకులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మానేజ్మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ.. కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు..తెలంగా ణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు పురం విష్ణు వర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్,గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, జమ్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

– రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక సంఘాల పిలుపు



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** ఈనెల ఫిబ్రవరి 16 చేపడుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో మంగళవారం జాయింట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, మరి వేములవాడలో రెండు నియోజకవర్గాల కేంద్రంగా ఉదయం 10 గంటల వరకు రెండు నియోజకవర్గాల కార్మికులు కర్షకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చే పది సంవత్సరాలు పూర్తయిందని, అయినా రైతాంగం, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని, విశ్వ గురు, ఆత్మ నిర్భార్భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం మోసం చేసుకుంటూ వస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, హామీ ఇచ్చిందని, ఆ హామీని తుంగలో తొక్కిందన్నారు. సామాన్య ప్రజానీకం పై విపరీతమైన అధిక ధరలు పెంచి జీవన్ ప్రమాణాలను దెబ్బతీసిందన్నారు. ఇలా అనేక రకాలుగా బిజెపి ప్రభుత్వం కేవలం బడా కార్పొరేట్ శక్తులకే కొమ్ముగాసింది తప్ప సామాన్య ప్రజానీకానికి, కార్మిక వర్గానికి చేసిన పనులు ఏమీ లేవన్నారు. కావున ఇవన్నీటికి వ్యతిరేకంగా గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్, అమాలి సంఘం అధ్యక్షులు కుర్మా రవి, కుర్మా రాజేష్, కుర్మా సంజీవ్, కుడుకాల గిరిబాబు, బుర్గు పర్శరములు, బూరుగు రమేష్. చంద్రకాంత్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

– గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

– నెల రోజుల్లోగా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి







**వేములవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** వచ్చే నెల 7 నుండి 9 వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ పట్టణంలో అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**శివరాత్రిలోగా శివార్చన స్టేజ్ సిద్ధం చేయాలి..**

మహాశివరాత్రి జాతర లోగా గుడిచెరువు ప్రాంగణంలో 90 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న శివార్చన స్టేజ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం తగదని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు శివార్చన స్టేజ్ ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గుడిచెరువు ప్రాంగణంలో భక్తుల కోసం షెడ్ లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆలయ అధికారులకు సూచించారు.

**గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి..**

12 కోట్ల రూపాయలతో చేపడుతున్న గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పర్యాటక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమేరకు పనులు పూర్తయ్యాయి అనే వివరాలను ఆరా తీశారు. సివిల్ పనులు పూర్తయ్యాయని, రెయిలింగ్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ల్యాండ్ స్కేపింగ్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అబ్బురపరిచేలా లైటింగ్ అమర్చాలని కలెక్టర్ సూచించారు.

**గ్రంథాలయ భవనం నెల రోజుల్లోగా పూర్తి చేయాలి..**

వేములవాడ తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పాఠకులు, పోటీ పరీక్షలు సన్నద్ధమయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం 1 కోటి 45 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచి, రాబోయే నెల రోజుల్లోగా గ్రంథాలయ భవనాన్ని సిద్ధం చేయాలని సూచించారు.

**బీటీ రోడ్ విస్తరణ, డ్రైనేజీ, లేయర్ పనులు శివరాత్రిలోగా పూర్తి చేయాలి..**

వేములవాడ పట్టణంలో తెలంగాణ తల్లి చౌరస్తా నుండి కోరుట్ల బస్టాండ్ వరకు 600 మీటర్ల మేర 4 వరుసల రహదారి విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డుపై లేయర్ పనులను చేపట్టి మహాశివరాత్రి జాతర లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. బీటీ రోడ్ విస్తరణ, రోడ్డుపై లేయర్ నిర్మాణ పనులను చేపట్టి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్శనలో పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఈఈ రాజేష్, పర్యాటక శాఖ ఏఈ జీవన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మానవత్వాన్ని చాటిన ట్రాన్స్ జెండర్ గాజుల హరిత

● మృతుని కుటుంబానికి 5వేలు ఆర్థిక సాయం



**జమ్మికుంట, ఫిబ్రవరి13( ప్రజా జ్యోతి):** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని కనిపించనీ దేవుళ్లను పూజించడం కంటే ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పుణ్యం చేసుకోవాలని ట్రాన్స్ జెండర్ గాజుల హరిత అన్నారు.. వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు ఇటీవల వ్యవసాయ కూలీ పనుల నిమిత్తం వెళ్లగా ఫిట్స్ వచ్చి పొలంలోని మృతి చెందిన విషయం తెలుసుకున్న మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ గాజుల హరిత మృతుని కుటుంబాన్ని మంగళవారం కలిసి వారిని పరామర్శించి , కుటుంబ స్థితిగతులను తెలుసుకొని ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ట్రాంజెండర్ హరిత మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కూలి పని చేసి తన కుటుంబ పోషణ చేస్తూ ఇలా అకాల మరణం చెందడం తనను కలిచి వేసిందని అన్నారు..ఇలాంటి నిరుపేదల కుటుంబాలకు అండగా నిలవాల్సిన రాజకీయ నాయకులు, ప్రజలు అండగా నిలువకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు..బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా, డబుల్ బెడ్ రూమ్, పిల్లలను నాణ్యమైన విద్యపై గురుకులాలను చేర్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..భవిష్యత్తులో కూడా మృతుని కుటుంబ సభ్యులకు తన సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు..

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పై మండిపడ్డ కౌన్సిలర్లు

● చైర్మన్ ప్రవర్తన తీరు మారకపోతే నడిరోడ్డుపై బుద్ధి చెబుతాం

● ఆరోపణలు కాదు.. నిరూపణలు చేయాలి..

● చైర్మన్ తన బినామీలకు భూములు కట్టబెట్టారు

● ఇప్పటికైనా తన తప్పును తెలుసుకోవాలి

● అవిశ్వాసానికి మద్దతు తెలిపినందుకే నాపై దౌర్జన్యం

● కౌన్సిలర్లు రావికంటి రాజు, పోనగంటి మల్లయ్య



**జమ్మికుంట, ఫిబ్రవరి13( ప్రజా జ్యోతి):** బాధ్యతగల పదవిలో ఉండి గౌరవాన్ని పెంచుకునే ప్రయత్నం చేయకుండా తోటి కౌన్సిలర్ల ని ఇబ్బందికి గురి చేస్తూ వ్యక్తిగత దూషణకు దిగాడని జమ్మికుంట మున్సిపాలిటీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఆరోపించారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని రావికంటి రాజు కౌన్సిలర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ ఓ ప్రయివేట్ ఫంక్షన్ కు హాజరై బయటికి వస్తున్న తరుణంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్ రాజకుమార్ పట్ల చేసిన దాడిని మేము ఖండిస్తున్నాం అని అన్నారు.ఒక బాధ్యతగల పదవిలో ఉన్నప్పుడు గౌరవాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలని,4 సంవత్సరలు చేసిన అవినీతి బయటికి వస్తుందని భయపడి ఇలా వ్యక్తిగత దూషణలకు, గొడవకు దిగడం చేతగాని తనమని అన్నారు. చైర్మన్ గా బిఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సిబ్బందికి,కౌన్సిలర్ల కు సరైన గౌరవం ఇవ్వలేదని ఉంటది పోకట పోతూ సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇష్టారాజ్యంగా బిల్లులు పెడుతూ వ్యవహరించాడని అన్నారు. చైర్మన్ తను చేసిన తప్పులు సరిదిద్దుకోవాలి తప్ప అది కాకుండా గతంలో పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని మనసులో పెట్టుకొని ఇక్కడ పడితే అక్కడ ఎవరిని పడితే వారిని దూషించడం పద్ధతి కాదని చేసిన తప్పుని సరిదిద్దుకోవాలని సూచించారు.. చైర్మన్ పై అవిశ్వాసం ఏర్పాటు చేశామని మనసులో పెట్టుకొని ఆధారాలు లేని ఎన్నో ఆరోపణలు చేస్తూ కౌన్సిలర్లని ఇబ్బందికి గురి చేస్తున్నారని, దమ్ముంటే ఆరోపణలు కాకుండా నిరూపణ చేయాలని మండిపడ్డారు.. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని తనని అడిగే వారు ఎవరూ లేరని చైర్మన్ ఏక చక్రదిపత్యం వహించి కౌన్సిలర్ లను అనేక ఇబ్బందులకు గురిచేశారని అన్నారు.. అంతేకాకుండా నిరుపేదలకు చెందాల్సిన భూమిని అవినీతికి పాల్పడి సర్వే నంబర్ 629 ప్రభుత్వ భూమి ని కూడా 59 జీవో కింద ఛైర్మెన్ తన అనుచరులకు బినామీలకుభూములను కట్టబెట్టారనిఆరోపించారు.. మున్సిపల్ లో జరిగిన అవినీతిపై తప్పకుండా ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అనంతరం జమ్మికుంట కౌన్సిలర్ రావికంటి రాజు మాట్లాడుతూ సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మా సోదరుని కుమారుని వివాహానికి హాజరై బయటికి వస్తున్న తరుణంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు తన పట్ల అసభ్యకరంగా పురుష పదజాలంతో మాట్లాడుతూ బ్రోకర్ కార్యకలాపాలకు పాల్పడ్డావని తిట్టారని ఆరోపించారు... చైర్మన్ పదవి పై అవిశ్వాస కార్యక్రమ సమయంలో తమకు సహకరించలేదని అసహనంతో నాతో గొడవకు దిగాడు అని, కౌన్సిలర్ అని కూడా చూడకుండా దుర్భశలాడాడని అన్నారు. అంతేకాక తనని ఎంతో ఆవేశంతో కొట్టడానికి ప్రయత్నం చేశాడని వెంటనే జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు..30 మంది కౌన్సిలర్లు భిక్షం వేస్తే చైర్మన్ అయ్యావు అని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చైర్మన్ గా ఉన్నానని అహంకారంతో కౌన్సిలర్ల స్వేచ్ఛను హరింప చేసి, సొంత నిర్ణయాలతో కౌన్సలర్ లను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినప్పటికీ చైర్మన్ కు సహకరించామని అన్నారు.. ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా పనిచేశామని అన్నారు.. గౌరవప్రదమైన చైర్మన్ పదవిలో ఉండి గౌరవాన్ని కాపాడుకోవాలి తప్ప ఇలాంటి సంఘటనలు పునరావృతం చేసినట్లయితే నడిరోడ్డుపై సమాధానం చెబుతామని, చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.. అనంతరం వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కొండ్ల పాపయ్య మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ రావి కంటి రాజు ఒక వైశ్య కుటుంబానికి చెందిన వ్యక్తి అని భయభ్రాంతులకు గురి చేస్తూ, దౌర్జన్యనికి, దాడులకు పాల్పడినట్లయితే క్షమించేది లేదని ఇలాగే కొనసాగినట్లయితే వైశ్య సభ్యులందరు ఏకమై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 15 మంది కౌన్సిలర్లు ఆర్యవైశ్య సంఘం మాజీ మండలాధ్యక్షుడు కొండ్ల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యం పెంపొందించేలా టాస్క్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– టాస్క్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాల పరిశీలన

– టాస్క్ సీఈఓతో కలిసి టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం అనువైన ప్రదేశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

– కలెక్టరేట్ ఎదురుగా గల బస్ స్టాప్‌లో ఉన్న విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి - 12:** యువతలో నైపుణ్యం పెంపొందించుటకు టాస్క్ సెంటర్ ఏర్పాటు దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా తో కలిసి టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం అనువైన ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పరిశ్రమలకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం, పరిశ్రమ, విద్యా సంస్థల మధ్య సమన్వయం తీసుకురావడానికి టాస్క్ సెంటర్ దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. యువతకు నైపుణ్య అభివృద్ధికి శిక్షణ అందించేందుకు టాస్క్ సెంటర్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రకటించారని, దాని ప్రకారం ఐటి, ఇతర రంగాల్లో ఉపాధి నైపుణ్య శిక్షణకు నిపుణులు జిల్లాకు వచ్చి టాస్క్ సెంటర్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భవనాలను పరిశీలించారని కలెక్టర్ తెలిపారు. టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం మంత్రి ఆదేశాల మేరకు ఐటిఐలోని పాత కలెక్టరెట్ కార్యాలయం, ఎంపిడిఓ ప్రాంగణంలో పాత ప్రభుత్వ కార్యాలయాలు, పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం పరిశీలించామని కలెక్టర్ పేర్కొన్నారు. టాస్క్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేసి మంచి సెంటర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్యం పెంపొందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ శిక్షణ ఏర్పాటు చేస్తామని, స్థానిక నిరుద్యోగ యువతకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ ఎదురుగా గల బస్ స్టాప్ లో ఉన్న విద్యార్థులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు అన్ని రకాలుగా సహకరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట టాస్క్ మేనేజర్ లు ప్రదీప్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ గంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్, సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 14 బుధవారము నుండి 21వ తేదీ వరకు నిర్వహించనున్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహణలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అందరూ సభ్యులు తప్పక విచ్చేసి స్వామి వారి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కరీంనగర్ డీసీసీ పీఆర్వో బ్రహ్మోత్సవ సేవకులు పేర్కొన్నారు.

### దొంగను గుర్తుపడితే
# పోలీసులకు సమాచారం అందజేయాలి

– వేములవాడ సీఐ కరుణాకర్



**వేములవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన వృద్ధురాలి బంగారు గొలుసును దొంగిలించిన దొంగను ఎవరైనా గుర్తుపడితే పోలీసులకు సమాచారం అందించాలని వేములవాడ సీఐ కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ వృద్ధురాలిని బంధువులకు వద్దకు తీసుకువెళ్తానని చెప్పి, బైక్ మీద వేములవాడ పట్టణ శివారులోకి తీసుకెళ్లి, వృద్ధురాలి కుడిభుజం మీద కాలుతో త్రొక్కి మేడలో ఉన్న బంగారం దొంగలించుకొని పోయాడని తెలిపారు. వృద్ధురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఎవరైనా ఫోటోలోని దొంగను గుర్తు పడితే, పోలీసులకు సమాచారం అందించాలని, తగిన పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# రాజన్న సేవలో మధ్యప్రదేశ్ బీజేపీ ఇంచార్జి చైర్మన్ పి మురళీధర్ రావు




**వేములవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామిని మంగళవారం మధ్యప్రదేశ్ బిజెపి ఇంచార్జి చైర్మన్ పి మురళీధర్ రావు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు మురళీధర్ రావు కుటుంబ సభ్యులకు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ ప్రధాన అర్చకులు చంద్ర గిరి శరత్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, సీనియర్ బిజెపి నాయకులు లింగంపల్లి శంకర్, ఎర్రెడ్డి రాజిరెడ్డిలు ఉన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీబద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి మంగళవారం పోటెత్తారు. బోనాల మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయంతోపాటు పరిసరప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి ఇష్టమైన పసుపు కుంకుమలను, బోనాల నైవేద్యాలను సమర్పించుకొని అమ్మవారి సేవలో తరించారు. తమ ఇంటిల్లిపాదిని, పిల్లాపాపలను చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవారిని భక్తులు వేడుకున్నారు..

# నూతన ఎంపీడీఓగా మధుసూదన్

– బాధ్యతల స్వీకరణ



**చిగురుమామిడి: ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** చిగురుమామిడి నూతన ఎంపీడీవో గా బాసం మధుసూదన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓ గా పనిచేస్తున్న మామిడిపల్లి నర్సయ్య బదిలీ కాగా, కోహెడలో పనిచేస్తున్న మధుసూదన్ చిగురుమామిడికి బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఎంపీడీఓకు మండలంలోని పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసిన కూచిపూడి వెంకటేశ్వరరావు

తల్లాడ, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్): లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు కలిశారు.



మంగళవారం హైదరాబాదులో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రితో కలిసి మాట్లాడారు. మండలంలో రైతుల పొలాలకు రోడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని గ్రామాల్లో రైతుల పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి సమస్యలను పరిష్కరించాలని ఆయనకు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన మంత్రి తుమ్మల ఆ సమస్యలను పరిష్కారాన్ని కృషి చేస్తారని హామీ ఇచ్చినట్లు కూచిపూడి వెంకటేశ్వరరావు తెలిపారు.

## సింగరేణి అధికారిపై అసభ్యకర పోస్టులు పెట్టిన ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి
షిఫ్ట్ చేంజ్ చేశారని ఉక్రోషంతో ఒక ఉద్యోగి శ్రీరాంపూర్ ఎస్ఆర్ పి వన్ ఇంక్లైన్ గని మేనేజర్ విజయ్ కుమార్ పై సామాజిక మాధ్యమాలలో అసభ్యకర పోస్టులు పెట్టి మానసిక వేదనకు గురి చేయడమే కాకుండా వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది కార్మిక నాయకులు కూడా గని మేనేజర్ విజయ్ కుమార్ పై



దూషణకు దిగటం సరికాదని ఈ విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని మేనేజర్ విజయకుమార్ న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ నాయకత్వంలో ఏరియా అధికారులు మంగళవారం సాయంత్రం మణుగూరు గనుల సందర్శనకు విచ్చేసిన సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి వెంకటేశ్వర రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలతో సింగరేణిలో పారిశ్రామిక అశాంతి ఏర్పడటమే కాకుండా అధికారులు ఆత్మస్థైర్యాన్ని కూడా కోల్పోతారని దీంతో సింగరేణి ఉత్పత్తి ఉత్పాదికతలపై కూడా ప్రభావం పడనున్నదని ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి విజయ్ కుమార్ గారికి న్యాయం చేయాలని సింగరేణి స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం సంఘటనకు బాధ్యులపై తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు కోడి కృష్ణమూర్తి, అధికారులు ఎం నర్సిరెడ్డి, దండమూడి రాంబాబు, దావులూరి శ్రీనివాస్, చిట్టా శ్రీనివాస్, రాజేశ్వరరావు, శ్రీనివాస చారి, కృష్ణయ్య, ఎండి మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## భాగం సేవ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు చేయూత

బోనకల్, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి:
భాగం సేవ ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తుంది. దీనిలో భాగంగా సేవ ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం సేవ ఫౌండేషన్ తరపున



ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయం చేస్తామన్నారు. భాగం సేవ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నిర్వాహకులు భాగం రాకేష్ ను గ్రామస్తులు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు బాగం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మరాజు ఖాన్ సైదులు గ్రామ పెద్దలు పరచగాని వెంకట రాములు , రమేష్ ఆత్మకూరు రవికుమార్, పూర్వ విద్యార్థుల రాంబాబు సతీష్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క ఉత్సవాలకు కాంగ్రెస్ నేతలు బియ్యం వితరణ.

కారేపల్లి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న సమ్మక్క సారక్క ప్రతిష్ట ఉత్సవాలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల క్వింటా బియ్యం వితరణగా ఇచ్చారు. ఆ బియ్యాన్ని కాంగ్రెస్ నేతలు మంగళవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రతిష్ట ఉత్సవాలకు అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోత్ తారాచంద్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, ధర్మసోత్ సూర్య, ఏదల్లపల్లి నారాయణ, గణితి రామారావు, కేలోత్ బస్సీలాల్, పూనమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గూడెంలో మద్యం సిండికేట్ మాయు..

ఎక్సైజ్ శాఖ ఎవరి కోసం పనిచేస్తుంది.?
మద్యం దోపిడీని అరికట్టేందుకా.! వ్యాపారులకు వత్తాసు పలికేందుకా.?
సిండికేట్ వ్యవస్థకి అంతం ఎప్పుడు.?
లక్షల్లో దోపిడీ జరుగుతుంటే మౌనం ఎందుకు.!
బెల్ట్ షాపులను నియంత్రించడంలో పూర్తిగా విఫలం..

**రాష్ట్ర ప్రభుత్వానికి లాభాలు తెచ్చిపెడుతున్న ఎక్సైజ్ శాఖ తీరు పేదోన్ని కొట్టి పెద్దలకు పెడుతున్న చందంగా ఉంది. తెలంగాణ స్టేట్ బేవరేజెస్ ఆఫ్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరలకే మద్యాన్ని విక్రయించాల్సి ఉంటుంది. కానీ కొత్తగూడెం పట్టణంలో ఇష్టానుసారంగా రహస్య గోదాములు పెట్టి బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ ప్రజల్ని దోపిడీ చేస్తుంటే ఎక్సైజ్ శాఖ ఎవరి కోసం పని చేస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లక్షల్లో జీతాలు తీసుకుంటూ అవి చాలదన్నట్టుగా మద్యం వ్యాపారాలు చేసే వ్యక్తుల నుండి నెలవారి మామూళ్ళు తీసుకుంటున్నట్లు ఆ శాఖపై ఆరోపణలు వెల్లడవుతున్నాయి. కొత్తగూడెం సిండికేట్ పరిధిలో మొత్తంగా 19 దుకాణాలకు అనుమతులు ఉన్నాయి. ఆ దుకాణాలు నిబంధనల ప్రకారం పని చేస్తున్నాయా లేక అక్రమ మార్గంలో సంపాదించుకుంటున్నారా అనే విషయాల పై దృష్టి సారించాల్సిన అధికారులు వారి కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వర్తించలేక పోతుండడం పట్ల కారణాలు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట్లు ఖర్చుపెట్టి టెండర్లు దక్కించుకున్న వారంతా అక్రమ వ్యాపారాలు చేస్తూ కోట్లు కూడా పెట్టుకుంటూ మందుబాబుల జేబులను గుల్లా చేస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు అరికట్టడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.**

కొత్తగూడెం, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి

నియంత్రణ లేని బెల్టు షాపులు..

ఎక్సైజ్ శాఖ నిబంధనలో ప్రధానమైనవి మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం కలిగించడం, అక్రమ మద్యం ఉత్పత్తి వాటి అక్రమ రవాణా నిరోధించడం ముఖ్యమైనవి. ఈ నిబంధనలను ఆ శాఖ అధికారులు తుంగలో తొక్కి బెల్టు షాపులను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలుస్తోంది. గల్లి గల్లి కో బెల్ట్ షాపు వెలియడంతో సందు సందుకు మందు అందుబాటులోకి వచ్చింది. కొత్తగూడెంలో పదుల సంఖ్యలో వైన్ షాపులు ఉంటే వాటికి అనుబంధంగా వందల్లో బెల్ట్ షాపులు వెలిసాయి. అయితే మద్యాన్ని నిలువ చేసుకునేందుకు స్టాక్ పాయింట్ గోదాముకు లైసెన్స్ తీసుకుంటారు అక్కడ స్టాక్ పెట్టేందుకు మాత్రమే అనుమతి ఉంటుంది కానీ బెల్టు షాపులకు విక్రయాలు మొత్తం ఇక్కడి నుండే జరుగుతున్నట్లు సమాచారం. దీంతో బెల్ట్ షాపుల వ్యాపారం మూడు ఫుల్ బాటిల్ ఆరు క్వార్టర్ల లాగా మారిపోయింది. గోదాముల్లో ఒక్క క్వార్టర్ కు 20 రూపాయలకు అదనంగా చెల్లించి విక్రయిస్తున్న వ్యాపారులు బెల్ట్ షాపుల్లో సమయాన్నిబట్టి అధిక ధరలకు అమ్ముతున్నారు. బెల్టు షాపుల నియంత్రణ లేకపోవడంతో ప్రతినిత్యం ఏదో ఓచోట అల్లరి మూకలు మద్యం సేవించి ఘర్షణలకు పాల్పడుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రభుత్వానికి ఆదాయమే కాక, వారి నిబంధనల ప్రకారం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిండికేట్ వ్యవస్థకి అంతం ఎప్పుడు..?

మద్యం దుకాణాల అనుమతులు పొందిన వ్యాపారులంతా సిండికేట్ వ్యవస్థను స్థాపించి ఎక్సైజ్ శాఖను శాసిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అనుమతులు 19 షాపులకే వచ్చిన వాటికి భాగస్వామ్యులు మాత్రం వేలాల్లో ఉన్నారు. వీరంతా ఒక్కటై సంబంధిత అధికారులతో చీకటి ఒప్పందాలు చేసుకొని వారి సిండికేట్ సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తున్నారు. మళ్లీ వచ్చే మద్యం వేలంపాటల వరకు ఇప్పటి నుండే బ్లాక్ మనీ సంపాదిస్తూ కోట్లలో కూడా పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. ఇందులో ప్రతి ఒక్కరికి వాటాలు ఇస్తున్నామని చెప్పుకొస్తున్న బినామీ వ్యాపారులు ఎవరికి ఏ వాటా ఇవ్వకుండా నిబంధనల ప్రకారం వ్యాపారాలు ఎందుకు నిర్వర్తించలేకపోతున్నారు అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో నిబంధనల ప్రకారం మద్యం వ్యాపారాలు జరుగుతున్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ఈ తరహాపు దందా కొనసాగడం విశేషం. దీంతో ఎక్సైజ్ శాఖ ఎవరికోసం పనిచేస్తుందని ప్రశ్న తలెత్తుతుంది.



## గనుల్లో రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

బొగ్గు ఉత్పత్తిలో మణుగూరు ఏరియా గత రికార్డులను అధిగమించాలి
సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ %ు% ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి

మణుగూరు, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి
సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ప్లానింగ్ %ు% ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి తమ అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం మణుగూరు ఏరియా కు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలసి కొండాపురం గని యందు కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా జరుగు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను సంబందిత అధికారులు మరియు కాంట్రాక్ట్ యాజమాన్యం వారితో చర్చించారు. అనంతరం పికెఓసిం-2, పికెఓసి-4 మణుగూరు ఉపరితల గని వ్యూ పాయింట్ నుండి క్వారి లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, య%శీ%త్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ 2023-24 వార్షిక లక్ష్యమైన 119.50 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు, ఓబి లక్ష్యాలను సమిష్టికృషితో సాధించాలన్నారు. అందుకు గాను పని గంటలు పెంచుకొని, మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ఏరియా నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు ఇతర పరిశ్రమల వినియోగదారులకు నిరాటంకంగా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా సంబంథిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, అలాగే కంపెనీ వార్షిక లక్ష్యమైన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు మణుగూరు ఏరియా తన వంతు కృషి చేయాలని, 2024 -25 వార్షిక లక్ష్యసాధనకు కూడా సంసిద్ధులై బొగ్గు ఉత్పత్తి రవాణాలో సరికొత్త రికార్డులు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే వాయు కాలుష్య నివారణకు ధూమ్ము, ధూళి నియంత్రణకు తప్పనిసరిగా అనునిత్యం పూర్తి స్థాయిలో డస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని ఎంఎస్ఎస్, దుర్గా, మహాలక్ష్మి ఆఫ్ లోడింగ్ యాజమాన్యం వారికి



ఆదేశించడం జరిగిందన్నారు. కొండాపురం గనిలో కంటిన్యూయస్ మైనర్ సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండాపురం అండర్ గ్రౌండ్ గని నుండి రోజుకు 700 టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులకు సూచించారు. కొండాపురంలో కోల్ ట్రాన్స్పోర్ట్ సులభతరం చేయడానికి కొత్తగా ఏర్పాటు చేసిన బెల్టు లోడింగ్ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య, ఏరియా ఇంజినీర్ ఎం నర్సీ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి పికెఓసిగ లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్ట్ అధికారి కేపియూజి టి. వీరభద్ర రావు, ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్జిఓస్ని శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ మేనేజర్ పికెఓస్ని రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికెఓసిఎ వీరభద్రుడు, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎంఎన్జిఓస్ని రవీందర్, కేపియూజి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఎదుట 11టన్నులు నిషేధిత గంజాయి దహనం

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి
జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్లలో 142 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,061 కేజీల నిషేధిత గంజాయిని ఈ రోజు హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. గంజాయి విలువ 27 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు, సభ్యులైన ఓఎస్డి సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్,



పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నిషేధిత గంజాయిని మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగిందన్నారు. ముందుగా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్న వారిని అరికట్టడం కోసం జిల్లా పోలీస్ శాఖలో రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్పీ రోహిత్ రాజు తో పాటు ఓఎస్డి సాయి మనోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, డిఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్బి ఇన్స్పెక్టర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాపిత కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

కూసుమంచి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి
కూసుమంచి మండల కేంద్రంలోనీ సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం మిత్రపక్షాల కార్మిక సంఘాలు మరియు రైతు



సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం ) అధ్వారంలో రౌండ్ టేబుల్ సమావేశం గోడపత్రికల ఆవిష్కరణ, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశనికి అధ్యక్ష వర్గంగా, ఐ.ఎఫ్.టి.యూ. జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న, తెలంగాణ రైతు సంఘం తోటకూరి రాజు ,ఎ.ఐ.టి.యూ.సి. ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేష్ లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె ,గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు పాల్గొనాలని రైతు కూలిసంఘం జిల్లా అధ్యక్షులు బజ్జూరు వెంకటరామిరెడ్డి తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రే పాకుల శివలింగం పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కార్మిక రైతు సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, ప్రైవేటీకరణ విధానాలను మరింతగా పెంపొందించిందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీ ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని దానితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కంపెనీల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుందన్నారు. 8గంటల పనిని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్పొరేట్లకు కార్మిక శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూ, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికిందని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్,గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వ విధానాలను, సనాతన ధర్మ సూత్రాలను అమలు చేస్తుందని,దళితులు,ముస్లిం, మైనార్టీల పై,ప్రజాస్వామిక వాదులపై దాడులు జరిగాయని, ఇతర మతస్థుల మనోభావాలను దెబ్బతీస్తుందని, రాజ్యాంగానికి లౌకిక విలువలకు తిలో దాకలిస్తూ స్వార్థపూరిత ప్రయత్నాలను కొనసాగిస్తుందని అన్నారు. రైతులు ఢిల్లీలో సంవత్సరం కాలం పాటు ఉద్యమం కొనసాగిస్తే మూడు రైతు చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి ప్రయత్నిస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు మండల నాయకత్వం గోపి రవి, కాంపాటి మధు, దాట్ల వీరస్వామి, పోకల వెంకన్న, రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు చెరుకుపల్లి వీరయ్య బుర్ర సైదులు, తెలంగాణ రైతు సంఘ నాయకులు మల్లెల సనమంతరావు, యడవల్లి రమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్యానాయక్, సిఐటియు నాయకులు పడిశాల శేషయ్య కొమ్ము రోశయ్య ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ పులిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ కు ఎంపికైన కస్తూర్బా విద్యార్థిని

అభినందనలు తెలిపిన ఎంఈఓ జయరాజు.

కారేపల్లి,ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి:
ఆన్లైన్ వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ పోటీల్లో కారేపల్లి కస్తూరిబాయి బాలికల పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు



మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ సౌజన్య తెలిపారు. పదవ తరగతి విద్యార్థిని ఈసం పూజ రూపొందించిన "వాయిస్ వేరింగ్ ఇఫ్ చిల్డ్రన్ ఇన్సైడ్ కార్"అనే ఎగ్జిబిట్ తో రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ కు ఎంపికైంది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ..కారులో చిన్నపిల్లల్ని మర్చిపోయి కారు పార్కింగ్ చేసి లాక్ చేసి బయటకు వెళ్లినప్పుడు,లోపల ఉన్న పిల్లలు కార్ డోర్ ని కదిలించినప్పుడు ఐఆర్ సెన్సార్ డోర్ కదలికలను సర్క్యూట్ ద్వారా స్పీకర్కు అందజేయడంతో శ్వాస అందక చిన్నపిల్లల ఏడుపుల రూపంలో బయటకు పాటలు రూపంలో హెచ్చరిస్తుందని అన్నారు. దీంతో ప్రతి ఒక్కరూ పిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ ఎగ్జిబిట్ కి సహకరించిన ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు కవిత,విద్యార్థి పూజను మండల విద్యాశాఖ అధికారి జయరాజు అభినందించారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు

కల్లూరు ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):
పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలలో బాగంగా జిల్లా కలెక్టర్, కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల అవగాహన సదస్సును ఆయన ఏర్పాటు చేశారు. కళాకారులచే ప్రమాదాల గురించి పాటల ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. అనంతరం వెంకట పుల్లయ్య, ఎస్సై షాకీర్ మాట్లాడుతూ అతివేగం ప్రాణాన్ని తీస్తుందని తొందరపడితే బ్రతికే శూన్యమని వారన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని 18 సంవత్సరాలు నిండిన వారు డ్రైవింగ్ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. టూ వీలర్లు మీద ప్రయాణించేటప్పుడు తలకి కవచం లాగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సూచించారు. చదువుకునే పిల్లల్ని మంచి గుణపాటలు నేర్పాలని వారి భవిష్యత్తు కోసం మంచి మంచి పునాదులు వేయాలని తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వొద్దని ఆయన ప్రత్యేకంగా వారికి సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నడిపినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. అనంతరం అక్కడ హాజరైన ప్రజలతో రోడ్డు నియమాలు పాటించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య , స్థానిక ఎస్సై షేక్ షాకీర్, వారి సిబ్బంది,కళాకారులు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రేమికుల రోజు వేడుకలు జరగనివ్వం

**వీర సైనికుల త్యాగ దినంగా జరుపుకుందామం**

**జనగామ జిల్లా హిందూ సంస్కృతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు యారపటి సోమ్ రెడ్డి హెచ్చరిక**

జనగామ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): ఫిబ్రవరి 14 తేదీన ప్రేమికుల రోజు వేడుకలు జరిపితే ఊరుకునే ప్రసక్తేలేదని ఫిబ్రవరి 14న ప్రేమ దోమ అంటే ఒప్పుకోమనని, వ్యాలెంటైన్ కి ఈ దేశానికీ ఎలాంటి సంబంధం లేదని జనగామ



జిల్లా హిందూ సంస్కృతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు యారపటి సోమ్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హగ్ డే, కిస్ డే, చాక్లెట్ డే, ప్రపోజ్ డే, ఇవన్నీ ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 14 తేదీ రోజు పుల్వామా ఘటనలో మరణించిన సీఆర్పీఎఫ్ వీర సైనికుల త్యాగ దినంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. దేశం అమరులైన పుల్వామ ఘటన వీరుల త్యాగ దినం జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వాలెంటైన్ ప్రేమికుల రోజు పేరిట హడావిడి చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రేమికుల రోజు అంటూ ఎక్కడ నిర్వాహకులు వేడుకలు చేయకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దేశ సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేసేందుకు కొన్ని శక్తులు బలంగా ముందుకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ దోమ అంటూ పార్క్‌లు, పబ్, హెూటల్స్ లాంటి ఇతర ప్రదేశాల్లో హంగామా చేస్తే ఊరుకోంమంటూ తేల్చిచెప్పారు. ప్రేమానురాగాలకు ప్రతిరూపమే భారతదేశం, ఈ దేశంలో 365 రోజులు ప్రేమను పంచుతూ పొందుతూ జీవిస్తారు కానీ ప్రత్యేకంగా ఒకే ఒక్క రోజు ప్రేమ రోజు అంటూ వేషాలు వేస్తే తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## జాతీయ స్థాయిలో చీమలదరిని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దిన ఘనత

### – మాజీ సర్పంచ్ నరసింహారెడ్డికి దక్కుతుంది

### అభినందించిన కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి దేవ్ సింగ్ చౌహాన్

### – నెట్వర్క్ ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించిన కేంద్ర మంత్రి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి): దేశానికే ఆదర్శ గ్రామంగా చీమలదరి గ్రామాన్ని తీర్చిదిద్దిన ఘనత మాజీ సర్పంచ్ నరసింహారెడ్డికే



దక్కిందని కేంద్ర టెలికాం సహాయ శాఖ మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ అన్నారు. మంగళవారం మోమిన్పేట మండల పరిధిలోని చీమలదరి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలోకి ప్రవేశించే ముందు పోలీసుల ప్రత్యేక గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం స్మార్ట్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా చీమలదరి గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ, దేశంలోనే స్మార్ట్ విలేజ్ గా ఎంపికైన చీమలదరి గ్రామాన్ని తీర్చిదిద్దిన గ్రామ మాజీ సర్పంచిని నరసింహారెడ్డి పాత్ర చాలా ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. చీమలదరి



గ్రామంలోని ప్రతి ఇంటికి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ద్వారా ప్రతి ఇంటికి, ప్రతి పౌరునికి ఆన్లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. మారుమూల గ్రామమైన చీమలరి గ్రామానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. దేశానికి ఇలాంటి ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే ప్రజా ప్రతినిధులు మునుముందు ఈ గ్రామానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామానికి తన వంతు అవసరమైన టెలికాం సర్వీస్ ద్వారా ఎలాంటి సహాయాన్ని అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మీ సేవా సెంటర్ కావాలని కోరగా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పందించి దానికి అవసరమైన నివేదికను పంపించాలన్నారు. అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉన్నదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ చీఫ్ కోఆర్డినేటర్ చాగంటి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది, మండల పరిషత్ వైస్ ఎంపీపీ మానస, బాల్రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నాగార్జునసాగర్ డ్యాంను సందర్శించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం

శాఖ కార్యదర్శి నేతృత్వంలో తెలంగాణ, ఏపీతో సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమల్లో భాగంగా సీడబ్ల్యూసీ డైరెక్టర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్డీఎస్ఏ ,కేఆర్ఎంబీ , సీడబ్ల్యూసీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖకు సంబంధించిన 13 మంది బృందంసభ్యులు జలాశయాన్ని సందర్శించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మంగళవారం పరిశీలించారు.నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈ బృందంలో ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ, కే ఆర్ఎంబీ, సీఎస్ఎంఆర్ఎస్, ఏపీ, తెలంగాణ ఇరు రాష్ట్రాల నీటిపారుల శాఖ అధికారులతో



కలిసి నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శించారు. పరిశీలనలో భాగంగా సాగర్ ప్రధాన డ్యాం,గేట్లు, మగ్యాలరీ, రోప్స్, కుడికాలువ, హెడ్ రెగ్యులేటర్, జలవిద్యుత్ కేంద్రం, క్రస్ట్‌గేట్లను, 220, 420 గ్యాలరీలను వాక్‌వే మీద నుంచి స్పిల్‌వేను పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకు రానున్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి నిల్వలు వినియోగంపై పూర్తిస్థాయిలో నిపుణుల బృందం అధ్యయనం చేసింది. జలాశయం భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి నాగార్జున సాగర్ డ్యామ్ జలాశయం వివరాలను డ్యామ్ నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.అలానే 2009లో వచ్చిన వరదలకు ఎంత వాటర్ వచ్చింది. జలాశయం నుంచి ఎన్ని వేల క్యూసెక్కుల వరద నీరు గేట్ల ద్వారా విడుదల చేశారు. గేట్ల ద్వారా వరద నీరు విడుదల చేస్తున్న సమయంలో ఏమైనా ఇబ్బంది కలిగిందా అంటూ ఆరా తీశారు. డ్యామ్ జలాశయానికి సంబంధించిన ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలను డ్యామ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలాశయానికి సంబంధించిన గేట్స్, గ్యాలరీ, రోప్స్‌ను పరిశీలించి వాటి పనితీరు తదితర వివరాలను గురించి పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారులు, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్,నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ , అసిస్టెంట్ కమాండెంట్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బట్టి సోదరుడు మృతి పలువురు సంతాపం

వైరా ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు (70) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు గచ్చిబౌలిలోని ఏఐసి ఆసుపత్రిలో మృతి చెందారు.



హెూమియో ఎండి చదివిన వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో ప్రొఫెసర్ గా, అడిషనల్ డైరెక్టర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. సామాజిక బాధ్యతతో జన్మభూమికి సేవలందించాలని వైరా లోని తన నివాసంలో హెూమియో వైద్యశాల నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో మరణించారు. మంగళవారం సాయంత్రం తన స్వగ్రామమైన లక్ష్మీపురం గ్రామానికి మృతదేహాన్ని తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ ప్రాంత ప్రజలు లక్ష్మీపురం గ్రామానికి చేరుకుని వృద్ధ దేయాని సందర్శించి నివాళులర్పిస్తున్నారు. రేపు మధ్యాహ్నం లోపు లక్ష్మీపురం వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం.

## వైఎస్ జగన్ ఎపి కి రెండోసారి సీఎం కావాలి

మోకాళ్లపై మెట్లు ఎక్కి సిద్దేశ్వరుడి కి మొక్కిన జగన్ అభిమాని

బచ్చన్నపేట,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి సీఎం కావాలి అని జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ మోకాళ్లపై సిద్దుల గుట్ట మెట్లు ఎక్కి సిద్దేశ్వరుడి కి



మొక్కుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో కోడువాటూర్ దేవస్థానం సిద్దుల గుట్ట వద్ద మెట్లు ఎక్కుతూ జై జగన్ అంటూ జగన్ రెండోసారి సీఎం కావాలని కోరుకుంటూ మెట్లు ఎక్కుతూ ఆ దేవుని వేడుకున్నారు. అనంతరం దేవస్థానంలో సిద్దేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి రెండవసారి సీఎం గా గెలవాలని ఈరోజు మొక్కులు మొక్కడం జరిగిందని తెలిపారు. గురువారం నుండి ఆంధ్రప్రదేశ్ లోని పలు నియోజక వర్గాలలో ప్రజల వద్దకు వెళ్లి జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేయాలని తెలియజేస్తూ, పది లక్షల సంతకాల సేకరణ చేయనున్నట్లు తెలియజేశారు. ఆనాటి వైయస్సార్ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు వారికోసం వారి గెలుపు కోసం తన వంతుగా పనిచేస్తానని పది లక్షల ప్రజల సంతకాల సేకరణ చేపడుతున్నా అని తెలియజేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967